Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:09 Issue No. 09 | ఆదివారం Sunday | మే 11, 2025 11 May 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# కాల్పుల విరమణ ప్రకటించిన భారత్ - మే 12న పాక్‌తో చర్చలు

న్యూఢిల్లీ:గత మూడు రోజులుగా భారత్ – పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. వందల డ్రోన్లు, మిస్సైళ్లు, యుద్ధ విమానాలతో భారత్ పై విరుచుకుపడుతుంది. ఆ ప్రయత్నాలను భారత సైన్యం విజయవంతంగా తిప్పికొడు తుంది. ఈ క్రమంలో పలువురు పౌరులు మరణించారు, గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ సమ యంలో... భారత ప్రభుత్వం సంచలన ప్రక టన చేసింది.అవును... గత మూడు రోజు లుగా భారత్ - పాక్ మధ్య



తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ... భారత ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. ఇందులో భాగంగా... శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని తెలిపింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి మిక్రమ్ మిస్రీ ఈ విషయాన్ని వెల్లడించారు. దీనికి రెండు దేశాలు అంగీక రించాయని తెలిపారు.ఈ సందర్భంగా స్పందించిన మిస్రీ... పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిల టరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్ డీజీఎంవో కు ఫోన్ చేశారని.. ఇరు పక్షాలు భూమిపైనా, గాలిలో, సముద్రంలో కాల్పులు, సైనిక చర్యలను సాయంత్రం 5 గంటల నుంచి నిలిపేయాలని అంగీకరించాయని తెలిపారు. ఇదే సమయంలో ఈ అండర్ స్టాండింగ్ ని అమలు చేయడానికి రెండు వైపులా సూచనలు ఇవ్వబ డ్డాయని.. మే 12న డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ మళ్లీ మాట్లాడ తారని విక్రమ్ మిస్రీ తెలిపారు. ఇదే సమయంలో... కాల్పుల విరమణపై ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు జారీ అయ్యాయని వెల్లడించారు.

స్పందించిన పాకిస్థాన్!:
ఈ సందర్భంగా పాకిస్థాన్ డిప్యూటీ పీఎం, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పాకిస్థాన్, భారత్ లు కాల్పుల విరమణకు అంగీకరించాయని.. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని



పేర్కొన్నారు. ఇదే సమయంలో.. పాకిస్థాన్ ఎల్లప్పుడూ శాంతిభద్రతల కోసమే పాటుప డుందని చెప్పడం గమనార్హం.

డొనాల్డ్ ట్రంప్ పోస్ట్: ఇలా భారతదేశం కాల్పుల విరమణను నిర్ధారించి, చర్చలను వివరించడానికి కొన్ని నిమిషాల ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పం దిస్తూ... అది భారత్ – పాక్ దేశాల మధ్య అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చల ఫలితమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.ఈ సంద ర్భంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్... "అమెరికా మధ్యవర్తిత్వలో రాత్రంతా సుదీ ర్ఘంగా చర్చలు జరిగాయి.. తక్షణమే కా ల్పుల విరమణ చేపట్టేందుకు భారతదేశం, పాకి స్థాన్ అంగీకరించాయి.. సరైన సమ యంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి.. అందుకు ధన్యవాదాలు" అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.

# మన ఎస్-400, బ్రహ్మోస్ మిస్సైల్ స్థావరాలకు ఎలాంటి నష్టం కలగలేదు

**-పాకిస్థాన్ తప్పుడు ప్రచారాన్ని బహిర్గతం చేసిన భారత విదేశాంగ శాఖ**
**-వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలకు నష్టంపై పాక్ వాదనలు అసత్యం అని వెల్లడి**
**-మీడియాకు వివరాలు తెలిపిన కల్నల్ సోఫియా ఖురేషి**

న్యూఢిల్లీ:భారత సైన్యానికి తీవ్ర నష్టం వాటిల్లిందంటూ పాకిస్థాన్ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. తమ ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు ధ్వంసమయ్యాయని, పలు వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలపై దాడులు జరిగాయని పాకిస్థాన్ చేస్తున్న వాదనలు పూర్తిగా నిరాధార మైనవని స్పష్టం చేసింది. ఉగ్రవాద శిబిరాలపై భారత్ జరిపిన దాడుల అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పులు, సైనిక చర్యలను నిలిపివే యాలని ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.ఈ సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, "పాకిస్థాన్ తమ జేఎఫ్-17 విమానాలతో మా ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేసినట్లు చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవం. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్,



భటిండా, నలియా, భుజ్ వంటి మా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నా యని వారు చేస్తున్న ప్రచారం కూడా కల్పితమే" అని తెలిపారు. చండీగఢ్, వ్యాస్‌లలోని భారత ఆయుధాగారాలు దెబ్బతిన్నాయన్న పాక్ వాదనలు కూడా పూర్తిగా అబద్ధమని ఆమె కొట్టిపారేశారు.

అంతేకాకుండా, భారత సైన్యం మసీదులను ధ్వంసం చేసిందంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను కల్నల్ ఖురేషి తీవ్రంగా ఖండించారు. "భారత్ ఒక లౌకిక దేశమని, మా సైన్యం రాజ్యాంగ విలువలకు అద్దం పడుతుందని నేను స్పష్టం చేయాలనుకుంటు న్నాను" అని ఆమె అన్నారు.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)కు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం కూడా భారత సాయుధ బలగాలపై పాకిస్థాన్ చేస్తున్న పలు వాదనలను ఇప్పటికే ఖండించింది.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి

**-దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం**
**-ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం**
**-ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం**
**-భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం**
**-దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది**
**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**-రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉం దని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండా ల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోం దని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించారుపహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతా లకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు.

మిగతా 2లో

# కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నాం: భారత రక్షణ శాఖ స్పష్టీకరణ



**-భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందం అమలు**
**-పాకిస్థాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది అంటున్న భారత అధికారులు**
**-మతపరమైన ప్రదేశాలపై దాడులు చేయలేదన్న వింగ్ కమాండర్**

న్యూఢిల్లీ:భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిందని, దీనికి భారత త్రివిధ దళాలు కట్టుబడి ఉన్నాయని భారత రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు.ఇండియన్ నేవీ కెప్టెన్ రఘు నాయర్ మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం జరిగిన విషాదకర సంఘటనల అనంతరం భారత ప్రతిస్పందనలు సంయమనంతో, బాధ్యతాయుతంగా ఉన్నాయని తెలిపారు.

మిగతా 2లో

# రెండు మూడు రోజుల ముందే ఇది జరిగి ఉంటే ప్రాణనష్టం తప్పేది



## కాల్పుల విరమణపై స్పందించిన జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్:భారత్, పాకిస్థాన్ మధ్య శనివారం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్వాగతించారు.

అయితే, ఈ నిర్ణయం రెండు మూడు రోజుల ముందే తీసుకుని ఉంటే అమాయకుల ప్రాణాలు దక్కేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాల్పుల వల్ల నష్టపోయిన పౌరులకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాల్సి ఉందని అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాల్పుల విరమణ నిర్ణయంపై తన అభిప్రా యాలను పంచుకున్నారు.

"కాల్పుల విరమణను నేను స్వాగతి స్తున్నాను. ఇది రెండు మూడు రోజుల క్రితమే జరిగి ఉంటే, మనవైపున కోల్పోయిన ప్రాణాలు దక్కేవి. పాకిస్థాన్ డీజీఎంఓ మన డీజీఎంఓకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణ అమలైంది. నష్టం జరిగిన ప్రాంతాలను గుర్తించి, ప్రజలకు సహాయం అందించాల్సిన బాధ్యత ప్రస్తుత జమ్మూకశ్మీర్ ప్రభుత్వంపై ఉంది" అని ఒమర్ అబ్దుల్లా అన్నారు.

గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వ పథకాల కింద నష్టపరిహారం కూడా అందించాల్సి ఉందని అన్నారు.


"కాల్పుల వల్ల చాలా నష్టం జరిగింది. నష్టాన్ని వెంటనే అంచనా వేసి, నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. నష్టపోయిన వారికి సహాయం అందించడం ప్రారంభిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో




# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 110 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీ పడుతున్నారు. భారత తరపున మిస్ ఇండియన్ నందినీ గుప్తా.. ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' పాటతో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. పరచయ కార్యక్రమంలో పోటీదారులు విభిన్న వస్త్రధారణతో అలరించారు.




# ఈ ఏడాది ముందే నైరుతి రుతుపవనాలు...

## మే 27 నాటికే కేరళ రాక



**సాధారణం కన్నా 5 రోజులు ముందుగా రుతుపవనాల ఆగమనం**
**ఖరీఫ్ పంటల సాగుకు రైతులకు అనుకూలం**
**భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడి**
**ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా అధిక వర్షపాతం అంచనా**

2

## ఎన్టీఆర్ కాలనీలో మంచినీళ్ళ కుళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాభూమి పలాస :
పలాస మండలం లో కోసంగిపురం గ్రామ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో ఇంటింటికి మంచినీళ్ళ కుళాయిలను శనివారం ఎమ్మెల్యే గౌత శిరీష ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ రూ.3.16 కోట్లు నిధులతో



జల్ జీవన్ మిషన్ ద్వారా ఈ మంచినీటి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు దీంతో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## పడింది అడుగు.. అది పిడుగు..!

మొత్తానికి యుద్ధం అనివార్యమే అయింది.భారత సేనలు పాకిస్తాన్లోకి చొరబడి మరీ విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఇప్పుడు పాకిస్తాన్లో పరిస్థితి ఎలా ఉందంటే..పాక్ పౌరుల్లో అత్యధిక శాతం యుద్ధానికి అనుకూలంగా లేరు.అదేదో భారత్ మీద ప్రేమో.. యుద్ధానికి.. మానవ హననానికి వ్యతిరేకమని కాదు.భారత్ ముందు తమ దేశం నిలవలేదనే ఆక



లింపు.. పాకిస్తాన్ ఆర్థిక పరిపు ష్టి.. యుద్ధ సామర్థ్యం ఏ పాటివో ఆ దేశ ప్రజలకు తెలియనివి కావు.మొన్నటికి మొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభాలను ఎదు ర్కొన్న చేదు అనుభ వాలు ఆ దేశ ప్రజలను ఇంకా వెన్నాడుతూనే ఉన్నా యి. పాకిస్తాన్లో పరిస్థితులు ఇలా ఉం టే ఆ దేశ పాలకులు తగుదునమ్మా అంటూ ఇప్పుడు ఇండియాపై యుద్ధానికి తెగబడుతు న్నారు.మన బలం..తన బలం పరిగణనలోకి తీసుకోకుండా పాక్ ప్రభుత్వం అవలంబిస్తు న్న దుందుడుకు వైఖరి ఆ దేశ ప్రజల్లో చాలామందిలో కంపరం పుట్టిస్తోంది.ఇప్పటికే యు ద్ధం మొదలై బిక్కుబిక్కుమని కాలం వెళ్లదీస్తున్న పరిస్థితులను దాటి ఇంకా విషమ పరి స్థితులు ఏర్పడితే తమ గతి ఏంటనే దిగులు ఆ దేశ ప్రజలకు గట్టిగా పట్టుకుంది. ఈసరికే పాకిస్తాన్లో పరిస్థితులుచాలా భీతావహంగా మారి ఉన్నాయి.యుద్ధంపై పాకిస్తాన్ ప్రజల్లో భిన్నాభిప్రాయాలునెలకొన్నాయి.ఇవి రానున్న రోజుల్లో అంతర్యుద్ధానికి దారి తీయవచ్చు. ఇవి గాక బెలూచిస్తాన్ తలనొప్పి ఉండనే ఉంది.ఇదిలాఉంటే భారత సేనలుపాకిస్తాన్ ము ఖ్య మైన స్థావరాలు లక్ష్యంగా నానాటికీ ముందుకు దూసుకుపోతున్నాయి. ఒకవైపు మన దేశంపై పాకిస్తాన్ సేనలు చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతూ మరోవైపు ఎదురు దాడులు కొనసాగిస్తూ భారత్ ముందంజలో ఉంది.ఇప్పుడు పాకిస్తాన్ ఏం చేస్తోందంటే మొగుణ్ణి కొట్టి మొగశాలకి ఎక్కినట్టు ఇన్నాళ్లు చెయ్యాల్సిందంతా చేసి ఇ ప్పు డు భారతదేశం తమపై అక్రమంగా దాడులకు పాల్పడుతూ యుద్ధానికి కూడా తెగ బ డిం దంటూ ప్రపంచం ముందు మన దేశాన్ని చెడ్డ చేసే విఫలయత్నంలో ఉంది.ఎన్ని దాడు లు .. ఎన్నెన్ని విద్రోహ చర్యలు.. ఎంత విధ్వంసం..ఎంతెంత ఉగ్రవాదం..ఇన్నీ చేసి ఇప్పుడు పరిస్థితి చెయ్యిదాటుతూ ఉండడంతోకల్లబొల్లి ఏడుపులు ప్రారంభించారు పాక్పాలకులు..!

-సురేష్ కుమార్ ఎలిశెట్టి

## పీవోకే భారత్ లో విలీనం కావాల్సిందే !



పాక్ ఆక్రమిత కాశ్మీర్ షార్ట్ కట్ లో పీఓకే. అసలు కాశ్మీర్ అన్నది 1947 నాటికి ఒక స్వతంత్ర రాజ్యం. దానిని భయపెట్టి బెదిరించి తమలో కలుపుకోవాలని కొత్తగా ఒక దేశంగా ఆనాడు ఏర్పాటు అయిన పాక్ చేయాల్సింది అంతా చేసింది. అయితే కాశ్మీర్ ని ఏలుతున్న రాజు భారత్ తోనే ఉంటేనే తమకు మనుగడ క్షేమం అనుకుని భారత్ వైపు మొగ్గు చూపాడు. అలా భారత్ లో కాశ్మీర్ చేరడం జరిగింది. అయితే ఇది గిట్టని పాకిస్థాన్ కాశ్మీర్ మీద యుద్ధం చేసి తమలో కలిపేసుకోవాలని చూసింది. ఆ సమయంలో భారత్ తన సైన్యాన్ని కాశ్మీర్ కి పంపించి పాక్ తో యుద్ధం చేసింది. అలా పాక్ ని తరిమికొట్టింది. అయితే అందులో మూడవ వంతు భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుని కూర్చుంది. భారత్ లో విలీనం అయిన కాశ్మీర్ వద్ద రెండు వంతులు భూభాగం ఉంది. ఇది జరిగి దాదాపు ఎనభై ఏళ్ళు గడుస్తున్నా పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని మాత్రం భారత్ తిరిగి తెచ్చుకో లేకపోతోంది. ఆ లోటు అలాగే ఉంది. ఈ మధ్యలో 1965లో పాక్ తో భారత్ జరిగిపిన యుద్ధంతో భారత్ గెలిచింది. అయినా ఆక్రమిత కాశ్మీర్ ని తెచ్చుకోలేదు. 1971లో అయింతే పాక్ భూభాగం మీదనే వెళ్ళి లాహోర్ దాకా భారత్ సైనికులు కదం తొక్కి పాక్ కి శృంగభంగం చేశారు. అయినా ఈసారి కూడా పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని వెనక్కి తెచ్చి కలుపుకోలేదు. 1999లో కార్గిల్ యుద్ధం లో భారత్ విజేతగా నిలిచినా పీఓకే అన్న ఇష్యూ రాకుండానే ముగిసింది.ఇక ఇపుడు చూస్తే అన్ని విధాలుగా భారత్ కి అనుకూలత ఉంది. ప్రపంచంలోని కొన్ని అగ్ర రాజ్యాలు భారత్ పాక్ యుద్ధం మీద సన్నాయి నొక్కులు నొక్కవచ్చు. మరికొన్ని దేశాలు ముఖం మీద నవ్వు తెర వెనక విషం చిమ్మవచ్చు. ఎవరు ఏమి చేసినా ఇది భారత్ సార్వభౌమాధికారానికి సంబంధించిన సమస్య. అందువల్ల భారత్ ఈ యుద్ధంలో సాధించాల్సింది ఏంటి అంటే పీఓకేని వెనక్కి తెచ్చుకుని భారత్ లో కలుపుకోవడం అని అంతా అంటున్నారు. ఇది ఏకంగా 146 కోట్ల మంది భారతీయుల కోరిక. ఇది భారత్ ప్రతిష్టను పెంచే అంశం. ఇది ఉగ్రవాదానికి శాశ్వతంగా ముకుతాడు వేసే విషయం కూడా. తనది కాని ఆస్తిని ఎవరికో రాసి ఇచ్చినట్లుగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో చైనాకు కొంత భూభాగం ఇచ్చింది. అలా చైనా తన దేశం నుంచి పీవోకే దాకా రోడ్లు వేసింది.పీవోకేను స్వాధీనం చేసుకుని చైనా వైపు ఉండే రోడ్లను మూసివేసి మిగిలిన దానిని మొత్తం భారత్ వాడుకోవాలి. అక్కడ కొండ ప్రాంతం ఎక్కువ కాబట్టి జనాభా తక్కువగానే ఉన్నారు. ఇక గత ఏడున్నర దశాబ్దాలుగా వారి మేలు కోసం పాక్ ఏమీ చేసింది లేదు. వారు కనుక భారత్ తో ఉంటామని అంటే కలుపుకోవాలి. లేదా వారు పాక్ లోకి వెళ్తామంటే వారి ఆప్షన్ కే వదిలిపెట్టాలి. అలా సంపూర్ణ కాశ్మీర్ ని సాధించడమే కాకుండా వ్యూహాత్మకంగా భారత్ కి ఎంతో కలసి వచ్చే పీవోకేని స్వాధీనంలో ఉంచుకుని అక్కడ భారత జవాన్లతో కీలక ప్లేస్ లలో పోస్టులు ఏర్పాటు చేయడం ద్వారా ఉగ్రవాదుల పీడను శాశ్వతంగా వదిలించుకోవచ్చు అన్నది మాజీ సైనిక అధికారులు చెబుతున్న మాట. ఇదే మొత్తం దేశం మాటగా ఉంది.

ఆ మధ్యన దేశ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పీవోకే స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. సో అది ఇపుడు నిజం కాబోతోంది అని అంతా ఆశాభావంతో ఉన్నారు. పాక్ పహల్గాం దాడిని ఉగ్రవాదులతో చేయించిన దానికి ఇది సరైన గుణపాఠంగా కూడా ఉంటుందని అంటున్నారు. పీఓకే స్వాధీనంతో పాక్ కోరలు విరిచినట్లు అవుతుంది అని అంటున్నారు. పీవోకే ఎటూ భారత్ భూభాగం కాబట్టి అంతర్జాతీయ సమాజం కూడా భారత్ ని ఏ విధంగానూ తప్పు పట్టే అవకాశం ఉండదని అంటున్నారు. సో ఆ విధంగా భారత్ విజయకేతనం ఎగురవేయాలని అంతా గట్టిగా కోరుకుంటున్నారు. ఆ రోజు తొందరలోనే వస్తుందని ధీమాగా కూడా భారతీయులు అంతా ఉన్నారు.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు. ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించంఇ తర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటీకీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విద్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం.

దేశ రక్షణలో ప్రాణాలు పొగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజే యాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు. కాల్పుల విరమణ శుభపరిణామంశనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్-పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరిం చింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12వ తేదీన సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి. యుద్ధంలో నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ తీర్మానం చేద్దాం. దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఏపీ ప్రజలు అండగా ఉంటారు’ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఈ ఏడాది ముందే నైరుతి రుతువపనాలు...

మొదటిపేజీ తరువాయి

దేశ ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళ తీరాన్ని కాస్త ముందుగానే పలకరించనున్నాయి. సాధారణంగా జూన్ 1న ప్రవేశించే రుతుపవనాలు, ఈసారి మే 27వ తేదీనే కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇది సాధారణ తేదీ కన్నా ఐదు రోజులు ముందు కావడం గమనార్హం.రుతు పవనాల ముందస్తు ఆగమనం ఖరీఫ్ పంటల సాగు పనులను త్వరగా ప్రారంభించేందుకు రైతులకు ఎంతగానో ఉపకరి స్తుంది. ఈ అంచనాతో రైతులు వ్యవసాయ పనులకు సన్నద్ధం కావడానికి వీలు కలుగుతుంది. భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాల ప్రవేశానికి కేరళ ఆరంభమే ఒక ముఖ్యమైన సూచికగా పరిగణిస్తారు. వేడి, పొడి వాతావరణం నుంచి వర్షాకాలంలోకి మారడాన్ని ఇది సూచిస్తుంది. పైగా భారత్ కు అత్యధిక వర్షతాపాన్ని అందించేంది నైరుతి రుతుపవనాలే."ఈ సంవత్సరం, నైరుతి రుతుపవనాలు మే 27న కేరళలో ప్రవేశించే అవకాశం ఉంది. మా నమూనా అంచనాలో అటూఇటూగా 4 రోజుల వ్యత్యాసం ఉండవచ్చు" అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీని అంచనా వేయడానికి ఐఎండీ ఆరు రకాల సూచికలను ఉపయోగి స్తుంది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1న కేరళలో ప్రవేశించి, సుమారు ఏడు రోజుల ప్రామాణిక వ్యత్యాసంతో జూలై 8 నాటికి దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి.

2005 నుంచి కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీపై ఐఎండీ కార్యాచరణ అంచనాలను జారీ చేస్తోంది. ఇందుకోసం దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక స్టాటిస్టికల్ నమూనాను ఉపయోగిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ నమూనాలో అటూఇటూగా 4 రోజుల దోషానికి అవకాశం ఉంటుంది. గత 20 సంవత్సరాల (2005-2024) గణాంకాలను పరిశీలిస్తే, 2015 మినహా మిగిలిన అన్ని సంవత్సరాల్లోనూ ఐఎండీ అంచనాలు దాదాపుగా సరైనవేనని తేలింది. 2015లో మాత్రం అంచనా వేసిన తేదీ (మే 30) కన్నా వాస్తవ ప్రవేశం (జూన్ 5) నాలుగు రోజుల పరిమితిని దాటింది.ఐఎండీ తన నమూనాలలో ఉపయోగించే ఆరు ప్రధాన సూచికలలో వాయువ్య భారతదేశంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు, దక్షిణ ద్వీపకల్పంలో రుతుపవనాలకు ముందు కురిసే వర్షపాతం, ఉపఉష్ణమండల వాయువ్య పసిఫిక్ మహాసముద్రంపై సగటు సముద్ర మట్ట పీడనం, దక్షిణ చైనా సముద్రంపై అవుట్‌గోయింగ్ లాంగ్‌వేవ్ రేడియేషన్ (OLR), ఈశాన్య హిందూ మహాసముద్రంలో దిగువ ట్రోపోస్పిరిక్ జోనల్ గాలి, మరియు ఇండోనేషియా ప్రాంతంలో ఎగువ ట్రోపోస్పిరిక్ జోనల్ గాలి వంటివి ఉన్నాయి. కాగా, ఈ ఏడాది (జూన్-సెప్టెంబర్) వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 'సాధారణం కంటే ఎక్కువ' వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ గత నెలలోనే అంచనా వేసిన విషయం తెలిసిందే. ఇది రైతులకు మరింత ఊరటనిచ్చే అంశం.

## కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నాం: భారత రక్షణ శాఖ స్పష్టీకరణ

మొదటిపేజీ తరువాయి

కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవిస్తూనే, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి భారత సైన్యం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. "మన దేశ రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడానికి మేము సదా సిద్ధంగా ఉన్నాము" అని నాయర్ పేర్కొన్నారు.వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ, పాకిస్థాన్ ఒక తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడిందని ఆరోపించారు.

పోరాట సమయంలో భారత దళాలు మసీదులను లక్ష్యంగా చేసుకున్నాయన్న పాకిస్థానీ ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. "మేము అన్ని మతాల ప్రార్థనా స్థలాలను అత్యంత గౌరవిస్తాము. భారత సాయుధ దళాలు ఏ మతపరమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకోలేదు" అని వ్యోమికా సింగ్ స్పష్టం చేశారు. ఈ ఘర్షణల వల్ల పాకిస్థాన్ భూభాగంలో, వారి వైమానిక స్థావరాలు మరియు సైనిక మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆమె తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి, అదనపు కార్యదర్శి రణధీర్ జైస్వాల్ కూడా పాల్గొన్నారు.

## రెండు మూడు రోజుల ముందే ఇది జరిగి ఉంటే ప్రాణనష్టం తప్పేది

మొదటిపేజీ తరువాయి

సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా నిలిచిపోయిన విమాన సర్వీసుల వల్ల కలిగిన అంతరాయాన్ని కూడా అబ్దుల్లా ప్రస్తావించారు. "మన విమానాశ్రయం చాలా రోజులుగా మూసివేయబడింది. కాల్పుల విరమణ తర్వాత విమానాశ్రయం తిరిగి తెరుచుకుంటుందని ఆశిస్తున్నాం" అని ఆయన తెలిపారు.

## పలాసలో రెస్టారెంట్ యజమాని అదృశ్యంపై కేసు నమోదు



ప్రజాభూమి పలాస :
కాశిబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అదృశ్యమైనట్టు సిఐపి సూర్యనారాయణ తెలిపారు వివరాల్లోకి వెళితే .పలాస గాంధీ నగర్ కు చెందిన మణికంఠ ఓ రెస్టారెంట్ నడుపు తుంటారు ఈనెల మూడున ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లి తిరిగి రాలేదు మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆయన భార్య భర్త కనబడటం లేదని శుక్రవారం ఫిర్యాదు చేసింది ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ నట్టు సీఐ తెలి పారు




## ఆపరేషన్ సిందూర్ లో హతమైన టాప్ టెర్రరిస్టులు వీళ్లే

న్యూఢిల్లీ:పహల్గా ఉగ్రదాడికి భారత్ గట్టిగా బదులు తీర్చుకుంది. లష్కరే తయ్యిబా, జైషే ఉగ్రముతాలే లక్షంగా వాటి స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. మే 7 వ తేదీ అర్ధరాత్రి దాటిన తరువాత పాక్, పీఓకేలో జరిపిన మెరుపు దాడుల్లో తొమ్మిది కీలక ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసింది. ఈ ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్టు ఇటీవల కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో ఐదుగురు కీలక ఉగ్ర నాయకులను కూడా మట్టుబెట్టినట్టు తెలుస్తోంది. వారి వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులతో పాటు లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది, మరో ఇద్దరు ముష్కరులు హతమైనట్టు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్టుగా పేర్కొంటూ ఆంగ్ల మీడియాలో ఓ జాబితా బయటికొచ్చింది.

1.ముదస్కర్ ఖదాయిన్ ఖాస్ అలియాస్ అబు జుండాల్ : ఇతడే లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది . ఇతడి అంత్యక్రియలను పాక్ ఆర్మీ లాంఛనాలతో నిర్వహించినట్టు తెలుస్తోంది. అంతర్జాతీయ ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రౌఫ్ నేతృత్వం లోని జరిగిన ఈ కార్యక్ర మానికి పాక్ ఆర్మీ చీఫ్ , పంజాబ్ (పాక్) సిఎం, ఐజీ పాల్గొన్నట్టు సమాచారం.

2. హాఫీజ్ మహమ్మద్ జమీల్ : జైషే మహమ్మద్ ఉగ్ర ముఠా లోని కీలక సభ్యుడు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు పెద్ద బావమరిది.

3. మహమ్మద్ యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ జీ అలియాస్ సలీమ్ అలియాస్ సాహబ్ : జైషే ముఠాకు చెందిన మరో కీలక ఉగ్రవాది ఇతడు. మసూద్ అజార్ మరో బావమరిది అయిన అజార్.. .ఐసీ 814 విమాన హైజాక్ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

4. ఖలీద్ అలియాస్ అబు అకాస : లష్కరే తయ్యిబాకు చెందిన టాప్ ఉగ్రవాది. జమ్ముకశ్మీర్‌లో పలు ఉగ్రవాదులకు నేతృత్వం వహించాడు. అఫ్ఘానిస్థాన్ నుంచి ఆయుధాల స్మగ్లింగ్ చేసేవాడు. ఫైసలాబాద్‌లో జరిగిన ఇతడి అంత్యక్రియలకు పాక్ లోని సీనియర్ ఆర్మీ అధికారులు , స్థానిక డిప్యూటీ కమిషనర్ హాజరైనట్టు సమాచారం.

5. మహమ్మద్ హసన్ ఖాన్ : జైషే మహమ్మద్ ముఠాలో కీలక సభ్యుడు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని జైషే ఆపరేషనల్ కమాండర్ ముఫ్తి అస్గర్ ఖాన్ కశ్మీరీ కుమారుడు . జమ్ముకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించడంలో కీలక పాత్ర పోషించాడు.

జైషే , లష్కరే ముఠాల కీలక స్థావరాలే లక్షంగా భారత్ ఈ మెరుపుదాడులు చేపట్టిన సంగతి తెలిసిందే. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో... లాహోర్‌కు 40 కిమీ దూరంలోని మురిడ్కేలో గల లష్కరే తొయిబా ఉగ్ర శిబిరం కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబై దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్ , డేవిడ్ హెడ్లీ శిక్షణ తీసుకున్నారు. ఇక జైషేకు చెందిన ప్రధాన కేంద్రం బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్ పైనా దాడి జరిగింది. ఈ దాడిలో మసూద్ అజార్ కుటుంబం లోని 10 మంది మృతి చెందినట్టు వార్తలు వచ్చాయి.

ప్రజాభూమి



# గాజువాక పోలీస్ స్టేషన్ కాంప్లెక్స్ ఆవరణలో స్వచ్ఛభారత్

ప్రజా భూమి విశాఖపట్నం



మహాత్మా గాంధీ ఆశయ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. పోలీస్ స్టేషన్ కాంప్లెక్స్ ఆవరణలో స్వచ్చ భారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రత పనులను చేపట్టారు.సీఐ పార్థసారథితో కలిసి చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆరోగ్య సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఏటా ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్చ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నజీర్,భాజపా,జనసేన నాయకులు గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాస్,బొండా ఎల్లాజీ,రోహిణి,నాగేశ్వరరావు,రౌతు గోవింద్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకుంటున్న విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు

ప్రజా భూమి విశాఖపట్నం




ప్రతిరోజు దువ్వాడ రైల్వే స్టేషన్ లో జనరల్ బోగీలో ప్రయాణించే రైలు ప్రయాణికులకు ఉచితంగా మంచి నీటి బాటిల్స్ ను సరఫరా చేస్తున్నారు. అయితే ఇది చిన్న విషయం అనుకోవడానికి తారసం లేదు, ఉక్కు కర్మాగారంలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఒకచోట చేరి సొంత డబ్బులు ద్వారా మినరల వాటర్ బాటిల్ కొనుగోలు చేసి జనరల్ బోగీలో ప్రయాణించే రైలు ప్రయాణికులకు ఉచితంగా ప్రతిరోజు వాళ్ళ వద్దకు వెళ్లి మరి అందిస్తున్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత శేష జీవితాన్ని ప్రశాంతంగా జీవించాలని కోరుకునే కొందరు ఉద్యోగులకు వీళ్లుఆదర్శంగా నిలిచారు...సేవా దృక్పథంతో ఇప్పుడు వీళ్ళు చేసే ఉచిత మంచినీటి సరఫరా అందరికీ ఆకట్టుకుంటుంది. ప్రతిరోజు 300 నుండి 500 మినరల్ వాటర్ బాటిల్స్ ను కొనుగోలు చేసి, రెండు గుంపులుగా విడిపోయి జనరల్ బోగీలో ప్రయాణం చేసే రైలు ప్రయాణికులకు ఉచితంగా అందిస్తున్నారు.కొంతమందితో ఏర్పడిన ఈ సేవా సంస్థ కాస్త ఇప్పుడు రోజురోజుకి ఒకరికి ఒకరు చేరుతున్నారని, ఇలా సేవా కార్యక్రమాలు చేయడం వలన చాలా ఆనందంగా ఉంది అని సంస్థ సభ్యులు తెలిపారు.

# మూడోసారి టిడిపి టౌన్ అద్యక్షులు గా తిరిగి ఉంగరాల రాంబాబు ఎన్నిక...

## విధేయత కు పట్టం కట్టిన టీ డి పి ఆదినాయకత్వం

ప్రజా భూమి ప్రతినిధి మండపేట



మండపేట టౌన్ టిడిపి అధ్యక్షులు గా ప్రస్తుత అద్యక్షులు ఉంగరాల రాంబాబు ఎన్నికయ్యారు. వరసగా మూడో సారి ఆయన ఈ పదవి చేపట్టారు. పార్టీ కి వీర విధేయుడుగా వుండటం తో పాటు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వి. సాయి కుమార్ బాబు లకు అత్యంత సన్నిహితులు గా గుర్తింపు పొందారు. టిడిపి ఏర్పాటు అయినప్పటి నుండీ టౌన్ అద్యక్షులు గా కాపు సామాజిక వర్గీయులకు ఈ పదవి ఇవ్వడం రివాజు. గతంలో బండారు పెద్ద కాపు, సత్తి ముసలయ్య, జొన్న పల్లి సూర్య రావు లు సుధీర్ఘ కాలం పనిచేశారు. ఇపుడు ఉంగరాల రాంబాబు సుధీర్ఘ కాలం గా టౌన్ అద్యక్షులు గా పనిచేస్తూ కార్యకర్తల అభిమానాన్ని పొందారు. సౌమ్యుడు గా పేరొందిన రాంబాబు ను పార్టీ లో కార్యకర్తలు, నాయకులు అమితంగా అభిమానిస్తారు. ఈ నేపథ్యంలో రాంబాబు ను ఎమ్మెల్యే, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, నల్ల మిల్లి వీరెడ్డి లుఅభినందించారు.

# మొరంపూడి సెంటర్ మార్గాని భరత్ రామ్ ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




రాజమహేంద్రవరం మోరంపూడి ఫ్లైఓవర్ సెంటర్ వద్ద మార్గాని భరత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ శనివారం ప్రారంభించారు. మజ్జిగ పంపిణీ చేసారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణ బిజెపి అధ్యక్షులు పాదార్తి ఆంజనేయులు అధ్యక్షతన బిజెపి మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పి వి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని%శ్రీ% మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి నందు పూజ కార్యక్రమం పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వ%శీ% చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని పాక్ ముష్కరులను మట్టి పెట్టే శక్తి మనోధర్యం భారత సైనికులకు ప్రసాదించాలని గత నెల 22వ తేదీన జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులలో మరణించిన మన భరతమాత ముద్దుబిడ్డలు పై జరిగిన ఉగ్ర దాడి ప్రతికారంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లో కేంద్ర ప్రభుత్వం రాజ్ నాథ్ సింగ్ అమీషా అజిత్ దోవెల్ జయశంకర్ మరియు మన దేశ ఆర్మీ నేవి ఎయిర్ ఫోర్స్ సారధ్యంలో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై ఈరోజుతో దాడులు చేసి వంద మంది ఉగ్రవాదులు మట్టు పెట్టడం జరిగింది ఎందుకుగానో మన ఆర్మీ నేవీ ఎయిర్ ఫోర్స్ త్రివిధ దళాల అధిపతులు పోరాట ఫలితం ముమ్ముందు కూడా దేశం విజయపదంలో నడిపించాలని స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడుబొంతల కృష్ణ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిమధ్యల లక్ష్మి దేవిశెట్టి చంద్రశేఖర్ డాక్టర్ కిరణ్ గురుమూర్తి సత్యం ప్రవీణ్ శివప్రసాద్ పట్టణ కన్వీనర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటిని కాపాడండి : మాజీ సైనికుల సంఘం విజ్ఞప్తి

## వీర జవాన్ మురళి నాయక్ ఘన నివాళి

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా వాసులందరం సంయుక్తంగా ఆర్డిటి సంస్థను కాపాడుకుందామని, ప్రతి ఒక్కరు సంయుక్తంగా సహకరించి పేదలకు అండగా ఉంటున్న ఈ సంస్థను కాపాడాలని అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆర్డిటిని కాపాడ వలసిందిగా కోరుతూ ధర్నా నిర్వహించారు. ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే పునరుద్ధరిస్తూ ఆర్.డి.టి.ని కాపాడవలసిందిగా కోరుతూ అనంతపురం జిల్లా మాజీ సైనికులు, ప్రజా సంఘాలు కార్మిక నేతలు, రైతు నేతలతో పాటు అనేక మంది ధర్నాలో పాల్గొన్నారు. ఆర్ డి టి అందించిన సేవలను గురించి అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు వివరించారు. ఇందులో అనేక మంది మాజీ సైనికులు కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా ఇండో పాక్ యుద్ధంలో వీర మరణం పొందిన మురళి నాయక్ కు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్ని ప్రజా సంఘాల నాయకులు సాకే హరి, కేజీ అనిల్ కుమార్, మాజీ సైనికుల సంఘం తరఫున ఈ నాగిరెడ్డి, ఈ. రంగారెడ్డి, బి.రవికుమార్, బండి వెంకటరమణ, ఎం నరసింహులు, ఎస్. ఖాజామొద్దీన్, బాల నాగరాజు, మహమ్మద్ గౌస్, బిఏ. హుస్సేన్, రాంగోపాల్, అబూ సలేహా, చిరంజీవి, నంజుండయ్య, దత్తయ్య, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుంచి పడి బీటెక్ విద్యార్థి మోహన్ సాయిమృతి ..!

ప్రజాభూమి,చంద్రగిరి:



తాటి చెట్టు పై నుంచి పడి బిటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చంద్రగిరి పట్టణం,కోట గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.చంద్రగిరి పట్టణం కోట గ్రామంలోని సిద్దయ్య కుమారుడు మోహన్ సాయి(24)అనే బీటెక్ చదివే విద్యార్థి తాటికాయలు కోసేందుకు తల్లి తండ్రి నిచ్చెన పట్టుకోవడంతో చెట్టు ఎక్కే సమయంలో జారి పడడంతో ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయాలు కావడంతో 108కు సమాచారం అందించారు.108 వాహనంలో చంద్రగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చేతికొచ్చిన కుమారుడు తమ ముందే ప్రమాదంలో గాయపడి మృతి చెందడంతో కుటుంబం దుఃఖ సాగరంలో మునిగిపోయింది.

# ఉదయ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..!

ప్రజాభూమి ,చంద్రగిరి:



పాకాల మండలం కే. వడ్డేపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు బండి ఉదయ్ కుమార్ రెడ్డి ఈనెల 5వ తేది మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. శనివారం కే. వడ్డేపల్లిలో ఉదయం కుమార్ రెడ్డి స్వగృహానికివెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏపీఆర్ఓ గా ఉదయ్ కుమార్ రెడ్డి పార్టీకి ఎన్నో సేవలు అందించారని, ఆయన సేవలు ఎప్పటికీ మరిచిపోమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని, కచ్చితంగా ఆదుకుంటామని మోహిత్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాకాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత సైన్యం విజయాన్ని కోరుతూ హోమం నిర్వహించిన బీజేపీ నేతలు...

ప్రజా భూమి గోకవరం



గోకవరంలో మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత్, పాకిస్తాన్ మధ్య ఉన్న ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలనీ సంకల్పంతో బీజేపీ నాయకులు శనివారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుల ఇనకోటి బాపన్న దొర, బీజేపీ సీనియర్ నాయకులు ఉంగరాల ఆదివిష్ణు మాట్లాడుతూ యుద్ధం అనేది ఆట కాదనీ, అది ఒక మృత్యు క్రీడా అన్నారు. ఏ దేశము కూడా యుద్ధాన్నీ కోరుకోదన్నారు. ముఖ్యంగా భారతదేశం శక్తివంతమైన దేశం అయినప్పటికీ శాంతి యుత దేశమని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు లోకాన సంస్థ సుఖినోభవంతు అనీ కోరుకునేటువంటి సనాతన ధర్మాన్నీ ఆచరించే దేశం, మన భారతదేశం అన్నారు. అలాగని అమాయక పౌరులను హత్యలు చేస్తూ, అరాచకాన్ని సృష్టిస్తే మతోన్మాద ఉగ్రవాద విష సర్పాలకు తగిన శాస్తీ చేసే శక్తి భారత ప్రభుత్వానికి ఉందన్నారు. కొన్ని శతాబ్దాల క్రితం భారతీయుల అనైక్యత కారణంగా ఈ దేశాన్ని పరిపాలించిన మొగల్ వంశీయులు బాబర్, అక్బర్, ఔరంగజేబు లాంటి దుర్మార్గులు మతోన్మాదమంతో రెచ్చి పోయి హిందుత్వానీ ధ్వంసం చేద్దామని అనేక దుర్చర్యలు చేపట్టినప్పటికీ, వాళ్ళంతా కాలగర్భంలో కలిసిపోయారన్నారు. ఆ రోజుల్లో హిందూ జాతికి ఆశాజ్యోతిగా, భారతమాత ముద్దు బిడ్డ, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆవిర్భావించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని, ఆ మహర్కతర్యాన్ని ఆయన సాధించడానికి ఆయన గురువు అయిన సమర్ధ రామదాసు స్వామీ శివాజీ మహారాజ్ కి విజయ మహామంత్రాన్ని ఉపదేశించి ఈ మంత్రాన్ని కోటిసార్లు పారాయణం చేస్తే ఈ దేశంలో హిందూ సామ్రాజ్యం ఏర్పడుతుందని, ఉపదేశించగా అదే విధంగా విజయ మహా మంత్రాన్ని కోటిసార్లు పారాయణం చేసి ఈ దేశంలో హిందూ సామ్రాజ్యం స్థాపించారన్నారు. అటువంటి విజయ మహా మంత్రం శ్రీ రామ, జయ రామ, జయ జయ రామ అనే నామాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రజలు అందరూ కూడా మహ శక్తీ వంతమైన విజయ మహామంత్రాన్ని ప్రతీ రోజూ 13 సార్లు పారాయణం చెయ్యాలి కోరారు. ఈ విధముగా దేశ ప్రజలు అందరూ చేస్తే కోట్ల సంఖ్యలో పారాయణ జరిగిన ఫలితంగా పాకిస్తాన్ పై జరిగే భారత సైనిక చర్యల్లో భారత్ విజయం సాధిస్తుందని, ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రంలో బీజేపీ ఏపీ స్టేట్ కాన్సిల్ సత్తి వేంకటరెడ్డి, వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త బత్తుల వెంకన్నబాబు, బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ కోనా సురేష్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరావు, గోకవరం మాజీ సర్పంచ్ బత్తుల సత్తిబాబు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, మామిడి వీర వెంకట సత్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, కరిబండి వెంకటేశ్వరావు, కుసుమంచి నాగేశ్వరావు, చిట్టినేనీ నారాయణరావు చౌదరి, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ, నిడదవోలు వీరబాబు, ఉప్పల దుర్గా ప్రసాద్, బత్తుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్స్ ,దళిత, బీసీ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే నెహ్రూ కు వినతి

## స్మశాన వాటిక అభివృద్ధి బాధ్యత తీసుకుంటాం...ఎమ్మెల్యే నెహ్రూ
## దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపనున్న ఎమ్మెల్యే నెహ్రూ

ప్రజా భూమి గోకవరం



గోకవరం గ్రామంలో క్రిస్టియన్స్, దళిత,బి.సిలకు చెందిన స్మశాన వాటిక అభివృద్ధి కొరకు జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూకు వినతిపత్రం అందించిన గోకవరం మండల నాయకులు. సమాధుల తోట (స్మశాన వాటిక) ఘోరీలతో పూర్తిగా నిండిన కారణంగావేరే చోట 5 ఎకరాలు భూమి కేటాయించాలని,, ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక నీటితో నిండి అందులో చెత్త, చెదారం నిల్వ ఉండుటవలన పార్థివ దేహాన్ని ఖననం చేయుట ఎంతో కష్టంగా ఉంది గనుక దానిని మట్టితో నింపి సదును చేయుట కొరకు, ప్రస్తుత సమాదుల తోట కు చుట్టూ ప్రహరీ గోడ, సమాధుల తోటకు మూడు వైపుల గల మార్గమునకు 3 గేట్లు నిర్మించేలామొదలగు విషయాలపై శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ గోకవరం మండల నాయకులతో మాట్లాడుతూ ప్రధానమైన మూడు అంశాలపై తక్షణమే దృష్టి సారిస్తామని, స్మశాన వాటికలో మట్టి ఫిల్లింగ్,చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి స్మశాన వాటిక గోరీలతో నిండిపోవడం వలన వేరొక స్థలం అవసరమని, చుట్టుపక్కల ప్రదేశాలలో ప్రభుత్వ భూమి ఏదైనా ఉంటే సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల క్రిస్టియన్ ,దళిత, బిసి, మరియు ఓసి నాయకులు పాల్గొన్నారు.

# అరుణోదయ 50 వసంతాల ముగింపు సభలను జయప్రదం చేయండి-బి.రమేష్

ప్రజాభూమి, గొల్లప్రోలు



అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య 50 వసంతాల ముగింపు సభల కరపత్రాలను మండల కేంద్రం గొల్లప్రోలు, జగనన్న కాలనీలో ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్ మాట్లాడుతూ... భూమి, భుక్తి ఈ దేశ విముక్తి కోసం సాగిన పోరాటాల్లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తన కలలతో ప్రజలను చైతన్య పరుస్తూ కీలక భూమిక పోషించిందని ఆయన తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉస్మానియా యూనివర్సిటీలో 1974లో కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సారథ్యంలో పురుడు పోసుకొని 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2024 డిసెంబర్లో హైదరాబాదులో పెద్ద ఎత్తున సభలను నిర్వహించడం జరిగిందని,దాన్ని కొనసాగింపు ఈనెల 12వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముగింపు సభ జరుపుకుంటుందని,ఈ సభను ప్రజా కళాకారులు, విప్లవ సానుభూతిపరులు, విద్యార్థి, మేధావులు,కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మధ్యభారత్ అడుగుల్లో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఆదివాసుల హత్యలు కార్పొరేట్ కంపెనీలకు అడవుల్లోని ఖనిజ సంపదను దోచిపెట్టడానికే అని ఆయన విమర్శించారు. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, అలాగే చత్తీస్‌గఢ్ లోని కర్రె గుట్టలను చుట్టుముట్టిన వేలాది మంది సైన్యాన్ని వెనక్కి రప్పించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు,ఎ ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పి డి ఎస్ యూ విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు డి. నారాయణమూర్తి, గొర్ల శివ, కే .శ్రీధర్ , వేగిశెట్టి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేయండి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మా భూములకు విద్యుత్ లైన్ ఏర్పాట్లు చేయమంటూ పలువురు రైతులు పోలవరం శాసనసభ్యులు బాలరాజును వేడుకొన్నారు. శనివారం పోలవరం నియోజకవరలోని పెదవాగు దిగువన ఉండేటటువంటి వేలేరుపాడు మండల వ్యవసాయ భూములకు సంబంధించిన రైతుల సుమారు 60 ఎకరాల భూములకు నూతన విద్యుత్ లైన్ ల కోసం దరఖాస్తులు అందించటం జరిగినది.. మ్మెల్యే సంబంధిత అధికారులను సంప్రదించి పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. మరియు గ్రామాలలో ఉండే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్య ఏదైనా తల దృష్టికి నేరుగా తీసుకురావాలని దళారులను ఆశ్రయించొద్దని ఆయన కోరారు.

## ఏజెన్సీలో బిజెపిని బలోపేతం చేయడానికి సహకరించండి - బిజెపి కార్యదర్శి చాట్రాత్రి ప్రసాదు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి సహకారం అందించాలని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాత్ ప్రసాద్ అన్నారు. శనివారంరాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణని వారి నివాసం వద్ద కలసి ఎంపీ ని శాలువాతో సత్కరించడం చేశారు. నియోజకవర్గం లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం కోసం తన వంతు సహకారం చేస్తానని హామీ ఇచ్చారు.ఏలూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చాట్రాతి లీల ప్రసాద్, జీలుగుమిల్లి మండల బిజెపి వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి కలసి ఎంపీ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే రోషన్ కుమార్ పుట్టిన వేడుకలుల లో 'కోట' నాయకులు

ప్రజా భూమి, కామవరపుకోట



మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం శనివారం జరిగిన వర్కుషాపులో పాల్గొన్న కామవరపుకోట టీడీపీ నేతలు,! శనివారంహెచ్ ఆర్ డి చైర్మన్ మ్మెల్సీ వేపాడ చిరంజీవి విజయవాడ ఈస్ట్ మ్మెల్యే గద్దె రామ్మోహన్రావు సమక్షం లో చింతలపూడి మ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కి జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కటింగ్ లో పాల్గొన్న కామవరపుకోట టిడిపి నాయకులు మద్దిపోటి నాగలింగేశ్వరరావు, అబ్బురి లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జి డాన్ బొబ్బిలి, సూరం సుధీర్, మన్యం దుర్గారావు, నెక్కాలపూడి మల్లిఖార్జునరావు , నవీన్,సతీష్ పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని కొమ్ముగూడెం పంచాయతీ కుమ్మరి గట్టు వద్ద నిర్మిస్తున్న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి హైదరాబాద్ కు చెందిన భక్తులు లక్ష రూపాయల విరాళం అందించినట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొండేపాటి రామకృష్ణ, పెనుగుర్తి సోంబాబు తెలిపారు. కుమారి గట్టు శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద కొండేపాటి రామకృష్ణ శనివారం విలేకరులతో మాట్లాడుతూ కొమ్ముగూడెం కు చెందిన ఆలయ స్థల దాత ఆలపాటి దుర్గారావు సమీప బంధువు, హైదరాబాద్ వాస్తవ్యులు నీరుకొండ వీర్రాజు, రత్నకుమారి దంపతులు శ్రీ సత్యదేవుని ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందించినట్లు వివరించారు. పెనుగుర్తి సోంబాబు మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్మాణం త్వరగా పూర్తి కావడానికి భక్తులనుండి అన్ని విధాల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఆలయ నిర్మాణం పనుల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీరజవాన్ మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదమని పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. బుట్టాయగూడెంలో కూటమి నేతల ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు వంకా కాంచన మాల, జనసేన మండల ప్రధాన కార్యదర్శి జిఎస్ఎన్ నాయుడు, కూటమి పార్టీల నేతలు కోసూరి నరేష్, నల్లూరి కృష్ణమోహన్,మనెల్లి బాలు, మడకం కన్నపరాజు, మాటూరి ముసలయ్య, మందపాటి మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఊరేగింపు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి పది గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం.

## విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

అన్నవరం లోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి రథం టోల్గేట్ వద్ద నుండి పంపా సత్రం వరకు స్వామివారి రథం ఊరేగింపు ఉన్నందున లెవెన్ కె.వి ఆర్టీసీ ఫీడర్ మధ్యాహ్నం మూడు గంటల నుండి 10 గంటల వరకు కరెంటు నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. మే 11వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఈ దిగువ తెలిపిన గ్రామాలకు విద్యుత్ నేర్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్నవరం పరిసర గ్రామాలైన సుబ్బరాయపురం సెంటర్ మొదలుకొని జూనియర్ కాలేజ్ ఏరియా, పెట్రోల్ బంక్ ఏరియా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియా, వెలంపేట, పాత బస్టాండ్ ఏరియా, చినరావిశెట్టి సెంటర్ ఏరియా, ఆంధ్ర బ్యాంక్ ఏరియా వరకు కరెంటు నిలుపుదల చేస్తున్నందువలన గృహ వినియోగదారులు, లాడ్జ్ ఓనర్ లు, చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు ఇతర వినియోగదారులు ఈ యొక్క అంతరాయమును గమనించి స్వామి వారి రథం ఊరేగింపు దిగ్విజయంగా జరిగేలా అధికారులకు మరియు సిబ్బందికి సహకరించవలసిందిగా కోరుచున్నామని ఆయన వెల్లడించారు.

## మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం: ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



కూటమి ప్రభుత్వ హయాంలో వీలైనంత ఎక్కువ మంది ప్రజలకు సంక్షేమం అందిస్తూ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పటిష్ట ప్రణాళికతో ముందడుగు వేస్తున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను చూసి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏలూరు 49వ డివిజన్ లక్ష్మీ నగర్ లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన పర్యటించారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యలతో పాటు ఎమ్మెల్యే అయిన తర్వాత వినతుల ద్వారా తెలుసు కుంటున్న సమస్యల పరిష్కారానికి కూడా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పెద్దపీట వేస్తున్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ... ప్రజా వసరాలకు ప్రాధాన్యత ఇస్తూ, యుద్ధ ప్రాతిపదికన పలు సమస్యలను పరిష్కరి స్తున్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే శనివారం ఆయన ఏలూరు 49వ డివిజన్ లక్ష్మీనగర్ లో స్వయంగా పర్యటించారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను చూడడంతో పాటు స్థానికులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. వాటిలో తక్షణం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరులు నివశించే ప్రాంతాలలో అసలు అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజకీయాలను పక్కన పెట్టి, ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. లక్ష్మీనగర్ లో రెండు రోడ్లకు 40 లక్షల రూపాయల గ్రాంట్ కేటాయించామని,, కొత్తగా మరో రోడ్డు నిర్మాణానికి 9 లక్షల 80 వేల రూపాయలు మంజూరు చేశామని, మొత్తంగా 50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే లక్ష్మీనగర్ లో డ్రైన్ల పూడిక తీయకపోవడం వల్ల నీరు నిలిచిపోతోందని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చారని,, ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని డీఈ తాతబ్బాయిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలాగే ఏలూరు నగరంలో పలుచోట్ల ఖాళీస్థలాలు వర్షపు నీరు, వ్యర్థాలతో ఉండడం వల్ల చుట్టుపక్కల నివశించేవారు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రానున్న 15 రోజుల్లో ఖాళీ స్థలాలను శుభ్రం చేయడంతో పాటు ఎత్తు పెంచుకోవాలని సూచిస్తూ. స్థల యజమానులకు కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేస్తారని చెప్పారు. అప్పటికీ పరిస్థితుల్లో మార్పు లేకపోతే ఆ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్పొరేషన్ కోఆప్షన్ పభ్యులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు బహుకరించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సైనికులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



రోడ్డు భద్రతా నియమాల్లో భాగంగా వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీస్ శాఖాధికారులు పదేపదే ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో ప్రత్తిపాడు స్టేషన్ సిబ్బందికి రక్షణ కవచంలా ఉండాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సైనికులు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,యువ నాయకులు అంబటి బుజ్జి,గోపిశెట్టి శ్రీను,కార్మిక నాయకుడు పత్రి రమణల ఆధ్వర్యంలో ఎస్సై ఎస్. లక్ష్మి కాంతం చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు శనివారం బహుకరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిత్యం అనేక కేసుల నిమిత్తం స్టేషన్ సిబ్బంది మండలంలో ఉన్న గ్రామాలు తిరగాల్సి ఉంటుందని,విపరీతమైన ఎండలు కాస్తున్న నేపథ్యంలో అన్ని కాలాల్లో కూడా రక్షణ కల్పించే వారి శిరస్సుకి రక్షణగా ఉండాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల రాంబాబు,జనసేన యువనాయకులు పి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

## లిక్కర్ మాఫియా, గ్యాంబ్లింగ్ కార్యకలాపాలపై ఉన్న ఆత్రుత లైట్లపై లేదా

### అవినీతిలో చూపే పనితనం
### అభివృద్ధిలో కానరాదా
### ఎంతో శ్రమించి పోరాటం చేసి
### ఫ్లైఓవర్ నిర్మించాం
### నాకు పేరు వస్తుందనే ఇక్కడ పనులు ఆపేసారా
### మోరంపూడి ఫ్లైఓవర్ దగ్గర నిరసనలో
### మాజీ ఎంపీ భరత్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తాను ఎంతో పోరాటం చేసి, త్రికరణ శుద్ధితో మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేయిస్తే , ఎప్రోచ్ రోడ్లు, లైట్లు వేయించాలన్న కనీస జ్ఞానం కూటమి ప్రభుత్వానికి లేకపోవడం దారుణమని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. గోదావరి జిల్లాలకు ప్రధాన జాతీయ రహదారి అందునా కీలకమైన జంక్షన్ గ ఉన్న మోరంపూడి జంక్షన్ లో వేలాది యాక్సిడెంట్లు జరగడం, వందలమంది ప్రాణాలు కోల్పోవడం అందరికీ తెలిసిందేనని, అందుకే పట్టుబట్టి ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం చేయించామని ఆయన అన్నారు. శనివారం ఉదయం మోరంపూడి ఫ్లైఓవర్ దగ్గర వైసిపి శ్రేణులతో కల్సి భరత్ నిరసన కార్యక్రమం నిర్వహించి, అక్కడ గోతులను మట్టితో పూడ్చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తాము కట్టించిన ఫ్లైఓవర్ కి కూటమి ప్రభుత్వం రిబ్బన్ కత్తిరించడం మినహా ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని వాపోయారు.

అసలు కూటమి ప్రభుత్వం ఎందుకుందని, గాడిదలు కాయడానికా అని భరత్ ఘాటుగా విమర్శించారు. గోదావరిలో ఇసుక దోచుకోడానికి, రాజమండ్రి నగరంలో భూములు దోచుకోడానికి, ఎమ్మెల్యే ఆయన అనుచరులు లిక్కర్ మాఫియాతో దోపిడీ చేయడానికి, రాజమండ్రిని పేకాట క్లబ్బులుగా చేయడానికి, గాంబ్లింగ్ ఆడించడానికి, స్పా సెంటర్లు ఎమ్మెల్యే మనుషులే పెట్టుకుని రాజమండ్రిని భ్రష్టుపట్టిస్తున్నారని భరత్ విమర్శించారు. వీటన్నింటిపై గల శ్రద్ధ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయి, ప్రారంభించి కూడా ఏడాది అయినా సరే, ఇక్కడ ఎప్రోచ్ రోడ్లు వేయించడమే శ్రద్ధ ఎందుకు లేదని ఆయన నిలదీశారు. ఒకవైపు ప్యాచ్ వర్కులు చేస్తున్నారని, వాళ్లనే ఇటు డైవర్ట్ చేసి, ప్యాచ్ వర్కులైన చేయించవచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. మోరంపూడి ఫ్లైఓవర్ వలన ఏమాత్రం మంచిపేరు వచ్చినా అది నాకు వచ్చేస్తుందన్న దురుద్దేశ్యంతో ఫ్లైఓవర్ దగ్గర ఎప్రోచ్ రోడ్లు, పైన లైట్లు వేయించకుండా తాత్సారం చేస్తున్నారా అని భరత్ అనుమానం వ్యక్తంచేసారు. చిన్న ప్యాచ్ వర్కులు కూడా చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఉందని ఆయన ధ్వజమెత్తారు.

ఇక్కడ ఎమ్మెల్యే పనితనం అంతా అవినీతిలో చూపిస్తున్నాడని, అభివృద్ధి పనుల్లో చేతకానివాడేనని, అందుకే ప్రభుత్వం మేలుకొని ఎప్రోచ్ రోడ్లు, లైట్లు వేయించాలని భరత్ డిమాండ్ చేసారు. కలెక్టర్ బంగ్లా నుంచి నిత్యం ఇదే రోడ్డులో కలక్టరేట్ కి వెళుతున్న కలెక్టర్ అయినా స్పందించాలి కదా అని ఆయన ప్రశ్నించారు. ఫ్లైఓవర్ మీదినుంచి వెళ్లిపోవడం వలన ఇక్కడ ఎప్రోచ్ రోడ్ల బాధ కూడా తెలియడం లేదేమోనని భరత్ వాపోయారు. అందుకే తగిన శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నేషనల్ హైవే వలన కాకపోతే మున్సిపల్ కార్పొరేషన్ అయినా పనులుచేపట్టాలని భరత్ డిమాండ్ చేసారు. ఎంపీ పురందేశ్వరి దీనిపై దృష్టి పెట్టకపోతే ఎలాగని, కాంట్రాక్టర్ చేత చేయించాలని భరత్ పేర్కొన్నారు. ప్యాచ్ వర్కులు కూడా చేయకపోవడం వలన వాహనదారుల నడుములు విరిగిపోనున్నాయని ఆయన ఆందోళన చెందారు.

నా అస్థి అమ్మైనా సరే, ఫ్లైఓవర్ కడతానని ఆరోజు చెప్పానని , నా సొంత స్థలంలో ఉచితంగా కారా?నా ఏర్పాటుచేసుకోడానికి అనుమతించి, ఫ్లైఓవర్ వేగంగా పూర్తికావడానికి కృషి చేసానని, భరత్ పేర్కొన్నారు.

ఫ్లైఓవర్ కత్తిచూపిస్తే, ఇప్పుడు సర్వీస్ రోడ్లు కూడా వేయలేక పోయారని, కనీసం ప్యాచ్ వర్కులు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజల బాధలు చూసి, డస్ట్, చిప్స్ రప్పించి ఇక్కడ గతుకుల్లో వేసి ప్యాచ్ వర్కులు చేయిస్తున్నామని ఆయన అన్నారు. ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు.

## పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులపై హర్షం

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




పంచాయతీరాజ్ వ్యవస్థలో దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్ల సమస్యలను కూటమి ప్రభుత్వం వేగంగా పరిష్కరించడం పట్ల తూర్పుగోదావరి జిల్లా(రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్లు) గ్రామ పంచాయతీ రాజ్ అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం ఎన్జీవో హాల్లో శనివారం జరిగిన డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.గ్రామ పంచాయతీ వ్యవస్థ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పదోన్నతులు ఇస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు.ముఖ్యంగా మండల విస్తరణాధికారి(ఈవోపీఆర్డీ) లకు డిప్యూటీ ఎంపీడీవో హోదా కల్పించడం హర్షనీయమన్నారు. అలాగే గ్రేడ్-1,2,3,4 గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు గ్రేడ్-5,6 సచివాలయ కార్యదర్శిలకు పదోన్నతులు కల్పించి పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠ పరుస్తున్న తీరు అభినందనీయమన్నారు.ఇవే ఇవే గాక కొత్తగా జనాభా, ఆదాయం ప్రాతిపదికన పంచాయతీ గ్రేడ్ లను విభజించడం కూడా మంచి పరిణామం అన్నారు. స్పెషల్ గ్రేడ్ పంచాయతీ తో పాటు గ్రేడ్-1,2,3 పంచాయతీలుగా విభజించి ఆయా పంచాయతీల పరిపాలన సౌలభ్యానికి తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. అలాగే ఈ నూతన గ్రేడ్ ల కూర్పులో ఆయా గ్రామ పంచాయతీలకు అవసరమైన పోస్ట్ ల వివరాలు పై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు.ఇదిలా ఉండగా మండల,డివిజన్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా స్థాయి కమిటీ నియామాకానికి చర్చించుకున్నారు.గ్రామ కార్యదర్శిల పని ఒత్తిడులు తగ్గించడానికి కార్యచరణ కార్యక్రమాలు రూపొందించి అధికారులు దృష్టికి తీసుకెళ్లడానికి కూడా నిర్ణయించుకున్నారు. తొలుత ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ సమావేశంలో కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి కట్టించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోల సంఘం నాయకులు పి వెంకటరత్నం, కెవివిఎస్ఎన్ మూర్తి, మిల్టన్, రాజమహేంద్రవరం డివిజనల్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు టంకాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకా ప్రసాద్, ట్రెజరర్ అయినవిల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ విజయా రెడ్డి, కొవ్వూరు డివిజన్ నాయకులు కాజా, వల్లీ, కాశీం తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం

### ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఇదే కూటమి ప్రభుత్వం విధానమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి దాట్ల కృష్ణ వర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, మాదారపు వీరబాబు,పోతుల మోహనరావు, రాజనాల శ్రీను, కురుమల్ల నాగేశ్వరావు, కొలమూరి భద్ర,ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, గుంటముక్కలా చిన్న పరిమి బాబు,రేవూరి శ్రీనివాస్,కొలమూరి బుజ్జి, కందుల చిట్టిబాబు,ఇతరులు పాల్గొన్నారు

## కాండ్రేగులలో క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కిట్లు అందజేసిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలకు కిట్లను కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన ఐటీ టీం నాలుగు రోజులు క్రితం అందజేశారు. ఆ సభ్యత్వ కిట్లు ను ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అయా క్రియాశీలక సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు తన పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి క్రియాశీలక సభ్యులకు ఐదు లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తున్నారని ఇది రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ రాజకీయ పార్టీ చేయడం లేదని, ఇంత మంచి కార్యక్రమం తీసుకున్న పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ క్రియాశీలక సభ్యత్వాకెట్లను అన్ని గ్రామాలకు పంపించడం జరిగిందని కాబట్టి ఆయా క్రియాశీలక వాలంటీర్లు ప్రతి క్రియాశీలక సభ్యులకు అందజేయాలని కోరారు

## దేశాల తులసికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గాదెలపాలెం గ్రామానికి చెందిన దేశాల తులసి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 48,300 రూపాయలు చెక్కును టిడిపి కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతులమీదుగా అందించారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా వైద్యం చేయించుకుని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సిఫార్సు లెటర్ తో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం నుండి చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని జ్యోతుల నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, కాకినాడ జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షులు కన్నబాబు, గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో ఎన్.సి.సి ఒకటవ కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు.


ప్రజాభూమి గండేపల్లి.



కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో 3వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్అధికారి కల్నల్ హెచ్.ఎస్. మాణిక్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి ఒకటవ కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా 3వ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ హెచ్.ఎస్. .మాణిక్ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక సేవ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి ఎన్.సి.సి క్యాంపు ఉపయోగపడతాయని అన్నారు. ఆదిత్య యూనివర్సిటీ సూరంపాలెం లో 01.మే.2025 నుంచి 10.మే.2025 వరకు జరిగిన ఈ శిబిరంలో ,కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 550 మంది ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొన్నారు.ఈ శిక్షణా శిబిరంలో డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఆయుధ విడిభాగాలను జోడించడం, విడదీయడం, ఫైరింగ్ వంటివాటిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. దానితోపాటు రహదారి భద్రత, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ హెచ్.క్యూ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, గ్రూప్ కమాండర్,క్యాంపు కమాండెంట్ కల్నల్ హెచ్.ఎస్. మాణిక్, ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సిలర్. డా. ఎన్. .సతీష్ రెడ్డి , డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా.ఎం. . శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు., క్యాంపు లో ప్రతిభ కనబరచిన క్యాడెట్స్ కి బహుమతులు అందజేశారు, ఎన్.సి.సి క్యాడట్స్ కి అభినందనలు తెలియచేసి ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి.: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గండేపల్లి.



ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు.మండల కేంద్రమైన గండేపల్లి స్త్రీ శక్తి భవనంలో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను నెహ్రూ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మూడు నెలలపాటు శిక్షణ వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, ఎంపీపీ చలగళ్ల దొరబాబు,పరిమి బాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు,కందుల చిట్టిబాబు, మారిశెట్టి భద్రం,పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొల్లం రెడ్డి రామకృష్ణ, సర్పంచులు అడబాల ఆంజనేయులు, సీలామంతుల వీరబాబు, బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, పోసిన బాబురావు వెలమాటి కాశి, తెలగ రెడ్డి భద్రరావు, ఇంచార్జ్ ఎంపీడీవో కర్రి చంద్ర రావు, ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్, ఏపీఎం పైల సన్యాసిరావు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివోఏ లు,వెలుగు సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

## జగ్గంపేటలో నూతన ఇండస్ట్రియల్ పారిశ్రామిక భవనం (ప్లాటిట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) శంకుస్థాపన

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, సభాధ్యక్షులు జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం నూతన ఇండస్ట్రియల్ పారిశ్రామిక భవనం ( ప్లాటిడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) శంకుస్థాపన కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సభాధ్యక్షుడిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపడానికి 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అందులో భాగంగా మొట్టమొదటిగా జగ్గంపేట నియోజకవర్గం పారిశ్రామిక భవనం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ భవనంలో మొట్టమొదటిగా ఐటీ ఐ ప్రో సర్వీసెస్ ఏర్పాటు చేయడానికి గోనాడ గ్రామానికి చెందిన నీలం అచ్యుత ముందుకు వచ్చారని 200 మంది వరకు ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. చైర్మన్ మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని సీనియర్ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేటలో పారిశ్రామికంగా అభివృద్ధి జరిగి పలు పరిశ్రమలు రావడంతో పలువురికి ఉపాధి దొరుకుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ బి పద్మజాదేవి, డిప్యూటీ జోనల్ మేనేజర్ బి. రాధామణి, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, అడపా భరత్ బాబు, కన్నబాబు, అత్తులూరి నాగబాబు, బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు, ఘాజింగం సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మేనేజర్ బి కృష్ణవేణి, అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్, జగ్గంపేట గండేపల్లి ఎమ్మార్వో రమేష్, ఆర్ శ్రీనివాస్, జగ్గంపేట ఎండిఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తునిలో ఉచిత కుట్టు మిషను శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య

ప్రజాభూమి తుని



మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు కూటమి ప్రభుత్వం మహిళాభ్యుదయ పథకాలకు కార్యరూపం ఇస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.కాకినాడజిల్లా తుని పట్టణంలో బీసీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషను శిక్షణా కేంద్రాన్ని ప్రభుత్వ విఫ్ యనమల మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు యనమల రాజేష్, చైర్ పర్సన్ నార్ల భువన సుందరిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఇందుకోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను అందిపుచ్చుకోవాలని కోరారు.కూటమి ప్రభుత్వం మహిళాభ్యుదయ పథకాలకు రూపకల్పన చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, మాజీ చైర్మన్ కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,వైస్ చైర్మెన్లు కుచ్చర్లపాటి రూపాదేవి, అచంట సురేష్,అరిగెల నర్సింహమూర్తి దంతులూరి శ్రీనివాసరాజు,చొప్పా సత్యనారా యణ, అద్దేపల్లి బాలాజీ,బొప్పన రాంబాబు,తమరాన సత్యనారాయణ, అల్లు రాజు,నెలపర్తి సత్యవతి, కొల్లు బోయిన కృష్ణ, దండెం నాగు, చందక గురుమూర్తి, కమీషనర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ పల్లె వెలుగులు తుని (వయా ఎస్ ఆర్ పేట,) బస్ సర్వీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యనమల దివ్య

ప్రజాభూమి తుని



పల్లె వెలుగు మళ్ళీ రోడ్డెక్కాయి.మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి.కోటనందూరు మండల ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒక్కటైన ఆర్టీసీ బస్ సదుపాయం పునఃప్రారంభమైంది. ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు తుని వయా డి.పోలవరం, ఇందుగపల్లి, బిళ్ళనందూరు,సూరపురాజుపేట, భీమవరపుకోట, జగన్నాధపురం మీదుగా కోటనందూరు కు ఆర్టీసీ రధచక్రాలు పరుగులు పెడుతున్నాయి.ఇవాళ మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు అధ్యక్షతన కోటనందూరు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్ లతో కలిసి ఈబస్ సర్వీస్ ను ప్రారంభించారు.అనంతరం అల్లిపూడి గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి రెండు లక్షల చెక్కును అందజేసారు.అనంతరం తుని మండలం ఎన్ ఎస్ వెంకట నగరం రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య సీతారాములకు ప్రత్యేక పూజలు గావించారు. ఆలయాన్ని ప్రారంభించారు.కోటనందూరుమండల పర్యటనలో అంకంరెడ్డి రమేష్,పెంటకోట భాస్కర సత్యనారాయణ,గొర్లి అచ్చియ్యనాయుడు, వెలగా కృష్ణారావు,పెనుమచ్చ నాగేశ్వరరావు,బంటుపల్లి వెంకటేశ్వర రావు, చిటికెల సత్యనారాయణ పోతల సూరిబాబు,ఎర్రా చినసత్యనారాయణ, అంకంరెడ్డి బుల్లి బాబు,రుత్తల సత్యసీతయ్య, చింతకాయల కొండబాబు,బోడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీల వర్గీకరణ చేయకూడదు బి ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు గుబ్బల రాజు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం స్వర్గీయ పివి రావు 73వ జయంతి నిర్వహించడం జరిగింది మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు 73వ జయంతి సందర్భంగా పిఠాపురం సూర్యరాయ విద్యానంద గ్రంథాలయము నందు సమావేశాన్ని ఏర్పాటు చేసి, అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం ఏపీ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు సాగిస్తూ, ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకం గా పోరాటం సాధించి సుప్రీంకోర్టులో విజయం సాధించిన స్వర్గీయ పివి రావు జీవితాన్ని పణంగా పెట్టి, రాష్ట్రంలో ఉన్న మాలలను చైతన్యపరిచి చరిత్రలో నిలిచిపోయే మహోన్నతమైన ఉద్యమాన్ని నడిపించి, మరో ప్రక్క సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయం సాధించిన మహా నాయకుడు పివి రావు అని అన్నారు. రాజ్యాంగ రక్షకుడుగా అసలైన అంబేద్కర్ వాదిగా చరిత్రలో అయన నిలిచిపోతారు. అటువంటి మహోన్నతమైన పోరాటనాయకుని 73వ జయంతిని ఘనంగా నిర్వహించామని తెలియజేశారు. పంజాబ్ రాష్ట్రంలో జరిగిన ఎస్సీ రిజర్వేషన్ల పరిణామాలపై ఏడుగురు సభ్యులకు కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనము 1-8- 2024 న గతంలో 2004వ సంవత్సరంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తొలగించి ఎస్సీలను ఉప కులాలుగా వర్గీకరణ చేసుకోవచ్చని, క్రిమిలేయర్ వర్తింపజేయ వచ్చిందని సుప్రీంకోర్టు అధికారాన్ని రాష్ట్రాలకు కల్పిస్తూ తీర్పు ఇవ్వటం జరిగింది. ఈ తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, పార్లమెంట్లో ఏ విధమైన చర్చ జరగలేదని కేంద్ర ప్రభుత్వ ఏ విధమైన సూచనలు ఇవ్వకపోయినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలను వర్గీకరణ ను అమలు పరుస్తూ ఆర్డినెన్స్ విడుదల చేయటం జరిగింది.ఎస్సీలను వర్గీకరణకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికలలో ఓడించి తీరుతామని మాలలు సత్తా తెలియజేస్తామని అన్నారు. తదనంతరం సభా ప్రాంగణం నుంచి పిఠాపురం ఎమ్మార్వో ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు అత్యధికంగా పాల్గొని, విజయవంతం చేయడం జరిగింది. సభ ఆహ్వానం దడాల సత్తిబాబు ముఖ్య అతిధులు కండెల్లి వీరబాబు, మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్, ఎడ్ల లక్ష్మీపతి, ముంజవరపు కృపానందం, వడ్డీ ప్రవీణ్, జగడం రవి, దాట్ల సూరిబాబు, బోయి నాగేశ్వరరావు, దాసరి అమృత్ కుమార్, గుల్ల కృష్ణ నేపాల వరలక్ష్మి, , యాగంటి వినోద్ బత్తుల నాగరాజు, ములకపాటి బుచ్చిరాజు, దడాల చిన్నరాజు బాబు, బందిలి సూరిబాబు, మురా కన్నారావు, బర్రె రాజు, దుగ్గాడ సింహాచలం, పులుగు బాబూరావు, కాకర యేసు, మలక శ్రీను, మానుకొండ మహేష్, గుబ్బల విక్టర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సోమలమ్మ అమ్మవారి వార్షికోత్సవానికి, జాతరకు గరగలతో అంకురార్పణ



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రాజమండ్రి రోడ్డు గవర్నమెంట్ హై స్కూల్ సోమాలమ్మ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి సప్తమ (7వ) వార్షికోత్సవ వేడుకలకు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ కమిటీ సభ్యులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత బాబు, ఆధ్వర్యంలో అమ్మవారి గరగల ఊరేగింపుతో అంకురార్పణ చేశారు. ముందుగా జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట మాజీ వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం %గ్ర%రగను నెత్తిన పెట్టుకుని జాతర మహోత్సవానికి అంకురార్పణ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు సోమలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు నిర్వహిస్తున్నామని శనివారం గరగలతో అమ్మవారి కార్యక్రమాన్ని ప్రారంభించి 12వ తేదీ సోమవారం నాలుగు గంటల నుండి అమ్మవారి జాతర ప్రారంభమవుతుందని డీజే సౌండ్ బాక్స్ లతో, మిరిమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో, బాణాసంచా కాల్పులతో గరగల నృత్య ప్రదర్శన, చండా వాయిద్యములు, కాళికా నృత్య ప్రదర్శనలు, గోవిందా నృత్య ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా జరుగుతుందని 16వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమం వేలాది మందికి అన్న ప్రసాదం వితరణ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోండ్రోతూ శ్రీను, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ దేశాల గుర్తింపు పొందిన మేధావి అంబెద్కర్ ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



ప్రపంచదేశాల చే మేధావిగా కొనియాడబడుతు విజ్ఞానాన్ని కే గుర్తుగా కీర్తంపబడుతున్న అందరివాడు అంబెద్కర్ అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం సమీపంలోని చల్లపల్లిలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో శనివారం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాల అలంకరణ చేసారు. అదేవిధంగాస్వర్గీయ పివి రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గొల్లకోటి చిన్నటిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్యనాయుడు నిమ్మకాయల రాజు పోలిశెట్టి శివాజీ , సుంకర చిన్నబ్బాయి కాట్రు ఆనందరావు కుసుమే వెంకన్న పరమట వెంకటేశ్వరరావు జంగా శ్రీను , రొక్కల సందీప్ కొల్లు ప్రశాంత్ పొలమూరి సత్యనారాయణ పాల్గొన్నారు

## దేశ క్షేమాన్ని కోరుతూ గోశాల లో లక్ష్మీనారాయణకు పూజలు గోమాతకు నవధాన్యాలు సమర్పణ

ప్రజాభూమి,రామచంద్రపురం.



దేశ క్షేమాన్ని కోరుతూ బిజెపి నాయకులు ఆసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు లక్ష్మీనారాయణలను పూజించారు. ఈమేరకు శనివారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు త్రివిధ దళాల భారత సైన్యం, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షేమాన్ని కోరుతూ చాగంటి వారి ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో లక్ష్మీనారాయణలను పూజించి గోమాతకు నవధాన్యాలు సమర్పించి నట్లు సర్పంచ్ సతీష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నిత్య అన్నదానానికి లక్ష విరాళం.

ప్రజాభూమి,రామచంద్రపురం.




దక్షిణ కాశీగా విరాజులుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన దాక్షారామం లో వేంచేసిఉన్న శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి నిత్య అన్నదానం ట్రస్ట్ కు లక్ష రూపాయల విరాళం విశాఖపట్నం వాస్తవ్యులు ఇమంద శ్రీనివాసరావు పద్మలత దంపతులు అందజేశారు. ఈ మేరకు శనివార లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవానికి అందజేశారు.

## యూనివర్సిటీ టాపర్స్ గా లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు

ప్రజాభూమి,రామచంద్రపురం.



శనివారం ప్రకటించిన ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ థర్డ్ సెమిస్టరు ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలో గల లయన్ జి. వి. రావు డిగ్రీ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించి యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ 8.7 గ్రేడ్ పాయింట్స్ నుండి 9.4 గ్రేడ్ పాయింట్స్ వరకుబి.ఎస్.సి, బి, కామ్,బి.సి.ఎ.కి చెందిన 12మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో సిలబస్ బోధన, సమగ్ర ప్రణాళికతో తాము ఫలితాల్లో ప్రతీ విద్యా సంవత్సరం ముందజలో ఉంటున్నామని తెలిపారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ స్టాఫ్ ఈసంధర్బంగా అభినందించారు.

## మంత్రి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత నాగిరెడ్డి.

ప్రజాభూమి,రామచంద్రపురం.



బిజెపి నాయకులు హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శనివారంరామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కూటమికి చెందిన బీజేపీ పార్టీలోఇటీవల చేరిన నేపథ్యంలో ఆయన మంత్రి వాసంశెట్టి సుభాష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ రావు తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని మంత్రి సుభాష్ ని ఈసంర్బంగా కోరారు.

## అభాగ్యులకు అండగా ఉంటాం- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి, రాజమహేంద్రవరం :



అభాగ్యులకు తాము... తమ కూటమి ప్రభుత్వం నిత్యం అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల స్థానిక దానవాయిపేట చిన్నగాంధీ బొమ్మ వీధిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన రేగులబండ వీరాకుమారి అనే బాధితురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరామర్శించి అత్యవసరంగా కావాల్సిన వంట సామాన్లు, కాయగూరలు, బియ్యం, కందిపప్పు తదితర సామాగ్రిని తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని తాము అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు. తక్షణ సాయంగా ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలను వెంటనే అందించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, బంగారు నాగేశ్వరరావు, చాపల చిన్నరాజు, బత్తుల కిరణ్ బాబు, జి ప్రతాప్ యాదవ్, సయ్యద్ అప్సరి, సయ్యద్ ఫయాజ్, మదీనా సాహెబ్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికి పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాస్.**
**11.5 కోట్ల రూపాయలతో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు శంకుస్థాపన.**
**1300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 20 యూనిట్లు ఏర్పాటు.**
**ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా పయనించాలి**

ప్రజాభూమి,రామచంద్రపురం.






ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్రంలో ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా రాష్ట్రంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదల్చిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 39 ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో 11.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 26000 చదరపు అడుగుల నిర్మిత స్థలంలో కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నామన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో వివిధ రకాల పారిశ్రామిక యూనిట్ల స్థాపన కోసం మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కాంప్లెక్స్ లలో ప్రధానంగా సూక్ష్మ మరియు చిన్న వ్యవస్థాపకులకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా చిన్నస్థాయిలో తయారీ, సేవా యూనిట్లు వాణిజ్య సంస్థలు గిడ్డంగులు అసెంబ్లింగ్ యూనిట్లను ఈ కాంప్లెక్స్ లలో ఏర్పరచుకోవచ్చాన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నూతన వ్యాపార ఆలోచనలతో ప్రభుత్వాన్ని సంప్రదిస్తే వారికి బ్యాంకుల నుంచి లోన్లు, ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరు చేయించడంతోపాటు ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో యూనిట్లు నెలకొల్పడానికి అన్ని మౌలిక వసతులు కల్పించి గదులను కేటాయించడం జరుగుతుందన్నారు. యువత ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏటా రాష్ట్రంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేం దుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఇప్పటివరకు 8 లక్షల కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని మంత్రి తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 200 మంది మహిళలకు రామచంద్రపురం పట్టణంలో మార్కెట్ యార్డ్ ప్రాంతంలో షాపులు కేటాయించి ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వి ఎస్ ఎం కాలేజీ సమీపంలో సిఎస్ఆర్ నిధుల తో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. హసనాబాద్ నుంచి నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏరియాకు రోడ్డు విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం ద్వారా రాయితీలు అందించడం జరిగిందన్నారు. తద్వారా 24 మందికి ఉపాధి కల్పించామని మంత్రి స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రామచంద్రపురం నియోజకవర్గంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఎంతగానో కృషి చేశారన్నారు. రెండు వారాలలో టెండర్లు పిలిచి కాంప్లెక్స్ నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. 8 నెలల లోపు సంబంధిత ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లో 1300 చదరపు అడుగుల విస్తీర్ణం గల 20 యూనిట్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీకుంటున్నామన్నారు రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న యువత పారిశ్రామిక యూనిట్లను నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ఔత్సాహిక యువకులు మంచి వ్యాపార ఆలోచనలతో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వపరంగా ఔస్థాయిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడంతోపాటు సబ్సిడీలు మంజూరు చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి అఖిల, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ ప్రసాద్, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, ఎంపీపీ అంబటి భవాని ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొలకలొత్తున్న తడిసిన ధాన్యం- నేలనంటిన వరిచేలు...!అగమ్యగోచరంగా రైతుల పరిస్థితి.

**నష్టం అంచనాకు కానరాని అధికార యంత్రాంగం.**
**ముందుకు సాగని ధాన్యం అమ్మకాలు.**

ప్రజాభూమి కాజులూరు.





అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన ధాన్యం మొలకలు వచ్చి రైతులను కలవరపెడుతోంది.అలాగే నేలను అంతటిన వరి నీటిలో ఉండి పోవడంతో పలుచోట్ల కుళ్ళిపోయి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయి . ఇంత జరుగుతున్నా అధికారులు రైతులకు పంట నష్టం అంచనా వేసేందుకు రాకపోవడం రైతులను మరింత కుంగదీస్తుంది. కాజులూరు మండల పరిధిలో గల పెనుమళ్ళలో వరి చేలలో మీరు నిల్వ ఉండి పండిన పంట కుళ్ళిపోతుందని, అలాగే కళ్ళల్లో ఉన్న ధాన్యం తడిసిపోయి మొలకలు వచ్చి నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే పరిస్థితి మండలంలో పలు చోట్ల రైతులకు కలిగింది.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పండిన వరిపంట అమ్మ కానికి సిద్ధం చేసుకున్న రైతులు నాలుగు రోజులుగా ఆయోమయానికి గురై వారి పరిస్థితిని అగమ్యగోచరంగా తయారైంది. ప్రతిరోజు వర్షం కురవడంతో ధాన్యాన్ని ఆరబెట్టడం మళ్లీ రాసులుగా పోగుచేసి పెట్టడం దినచర్యగా మారింది. మండు వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలకు రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికీ మండలపరిధిలో 40 శాతం వరి పంట కోయలేదు. అలాగే మాసూలు చేసిన ధాన్యం పంట పొలాల్లో ,పుంత రహదారులు,ప్రదానం రహదారుల వెంబడి అమ్మకానికి ఎదురుచూస్తున్నాయి. ఈ తరుణంలో ప్రతిరోజు ఏదోటైములో కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిచిపోవడంతో దాన్ని ఆరబెట్టడంలో రైతన్నలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మరో వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటన చేయడంతో దాల్వా రైతులు మరింత ఆందోళన గురవుతున్నారు. చేతికి వచ్చిన పంట అమ్ముకుని సొమ్ము చేసుకునే అవకాశం ఉంటుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వర్షం కురవడంతో రైతులు మరింత కలవరపాటు గురవుతున్నారు. మరోవైపు కొనుగోళ్లు నత్తనడకగా సాగడంతో ఎక్కడ ధాన్యం అక్కడే ఉందని కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే అదనుగా దళారులు మాత్రం తక్కువ ధరకే దాన్యం కొనుగోలు కొనసాగిస్తున్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన 31 మంది ఎంపిక

ప్రజాభూమి,రామచంద్రపురం






రామచంద్రపురం వివిఎస్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శనివారం ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగులు తరలివచ్చారు. టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ హెచ్ఆర్లు మేజర్ సరిత, దీపిక, శాంతిల్ లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థుల యొక్క స్కిల్ నైపుణ్యత గుర్తించేందుకు పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ఎంపికైన 31 మంది మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రదముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారితో మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారినే అప్రెంటిస్షిప్ కు ఎంపిక చేసామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టాటా ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో మాట్లాడి కోనసీమ జిల్లాలో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రముఖ టాటా ఎలక్ట్రికల్స్ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ ఎం ఎన్ సి కంపెనీ హొసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశారని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాల మహా నాడు ఆధ్వర్యంలో పి వి రావు పుట్టిన రోజు వేడుక

ప్రజాభూమి అమలాపురం

డా. బి ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో స్వర్గీయ పివి రావు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ స్థాయిలో మాల జాతి సంక్షేమం కోసం పోరాడిన కోనసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడంతో అమలాపురం గడియారం స్థంభం సెంటర్ లో ఆయన 73 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎం ఎ కె భీమారావు మల్లేశ్వరరావు పెయ్యల పరశురాముడు పెనుమాల చిట్టిబాబు నాతి శ్రీనివాస రావు జల్లి శ్రీనివాసరావు మట్టా వెంకట రావు బొంతు వీర వెంకట సత్యనారాయ సాపే బాల రవి బళ్ళ సత్యనారాయణ కాశి వెంకటరావు ములపర్తి సత్యనారాయణ సరెళ్ల రామకృష్ణ రొక్కాల నాగేశ్వరరావు మెండి డేవిడ్ అంబెద్కర్ వాకపల్లి హరీష్ జల్లి రంగారావు రేవు ప్రసాద్ యలమంచిలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మే 12 న జరగబోయే మాల ల మహా రణ భేరి ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



## వీర జవాన్ ముద్దుబిడ్డ మురళి నాయక్ చిత్రపటానికి వైకాపా నివాళులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యా లయం సమీపంలో శనివారం వీర జవాన్ భారత మాత ముద్దుబిడ్డ మురళి నాయక్ చిత్రపటానికి మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం అధ్యక్షుడు రసూల్, వైకాపా ఉపాధ్యక్షులు పార్నపల్లె కిషోర్, మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి లు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సత్య సాయి జిల్లాకు చెందిన జవాన్ మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వారన్నారు. దేశభద్రత లో తన ప్రాణాల ను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని మరువలేనిదని వారన్నారు. అంతకుముందుగా మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, బొగ్గిటి పురుషోత్తం, రాము, మల్లి కార్జున, వైకాపా నాయకులు పద్మనాభ రెడ్డి, బాల అశ్వర్థ రెడ్డి, రవి, సోపాల వీర, గంగిరెడ్డి, ఈశ్వరయ్య, శ్రీరాములు, ఎరుకల సంఘ అధ్యక్షుడు చెన్నకేశ వులు, కనక, రాయుడు, చలపతి, శీను, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన బ్రహ్మోత్సవాలలో హుండీల లెక్కింపు

ప్రజాభూమి: బ్రహ్మంగారి మఠం



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు ఆరాధన గురు పూజ మహోత్సవాలు పూర్తి అయిన తరుణంలో హుండీ లెక్కింపు కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర బాలాజీ, పూర్వపు మఠాధిపతి కుమారులు భక్తుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. శుక్రవారం మఠం లో హుండీలను లెక్కించగా 47 లక్షల 26 వేల రూపాయలు నగదు, బంగారు 8 గ్రాములు, వెండి 530 గ్రామ్స్ వచ్చినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈకార్య క్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, దివంగత మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వామి, వీరం బట్లయ్య స్వామి, గోవిందస్వామి పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్ స్కూల్ లోని పదవ తరగతి టాపర్స్ కు నగదు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



వై జి ఆర్ ట్రస్ట్ వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సింహాద్రిపురం మండలంలోని జిల్లా పరిషత్ , కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మొదటి బహుమ తి 4000 రూపాయలు ద్వితీయ బహుమతి 3000 రూపాయలు తృతీయ బహుమతి 2000 రూపాయలు ప్రోత్సాహ బహుమతులను మండల విద్యాధికారులు , ప్రధాన ఉపాధ్యాయులు వై జి ఆర్ ట్రస్ట్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను శనివారం అందజే శారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ విద్యా సేవలను మరింత విస్తృత పరిచి పేద విద్యార్థులకు మరింత చేయూ త అందిస్తామని తెలిపారు . అనంతరం ప్రధానోపా ధ్యాయులు రవిచంద్ర రెడ్డి ,అంకన్న విజయభాస్కర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వైజిఆర్ ట్రస్ట్ విద్యా సేవలను కొనియాడారు .ఇద్దర ఇంటర్మీడియట్ విద్యార్థులకు పదివేల రూపాయలు ఆర్థిక చేయూతను అందించారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత్రికేయు డు గుంట కృష్ణ కుమార్ (కిట్టు) తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అంధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన కుమారుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంట విజయ మ్మ, గుంట మధుసూదన్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరండి...

### - అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అభ్యసించండి
### - కరపత్రాల పంపిణీ ద్వారా ప్రచారం ముమ్మరం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక జడ్పీ బాలికల జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని, అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అభ్యసించాలని హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు అన్నారు. శనివారం వేంపల్లెలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ ద్వారా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ కళాశాలలో బైపిసి, సిఇసి గ్రూపుల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తుట్లు తెలిపారు. సెక్షన్ల వారిగా రెండు గ్రూపులకు కలిపి 40 సీట్లు కేటాయించామని, ప్రస్తుతం 20 మంది విద్యార్థులకు అడ్మిట్ కార్డులు అందజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ లో చదివిన విద్యార్థినిలు నీట్, జేఈఈ వాటిలో సీట్లు సంపాదించారన్నారు. ఈ ఏడాది నుంచి విధ్యార్థినిలకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉందన్నారు. ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ, ఈ ఏడాది నుంచి తల్లికి వందనం కింద రూ.15 వేలు ప్రభుత్వం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు ఆవుల వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోదండ రామాలయంలో స్థాపన తిరుమంజనం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట కోదండ రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు (టీటీడీ), అర్చకులు 'స్థపన తిరుమంజనం' అనే పవిత్ర శుద్ధి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు అభిషేకం సామాగ్రిని ఎంతో భక్తితో ఆలయంలోనికి తీసుకొస్తారు ఈ కార్యక్రమం ఆలయ పవిత్రతను కాపాడేందుకు, గర్భాలయం, ఆలయ ప్రాంగణాలు, దేవాలయాన్ని శుభ్రపరిచేందుకు నిర్వహించబడుతుంది. పంచామృ తాలతో సీతారామ లక్ష్మణుల మూలవిరాట్లకు అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు పుష్పాలతో సుందరంగా అలంకరిస్తారు ఒంటిమిట్టలోని కోదండ రామాలయం ప్రాచీన హిందూ దేవాలయం. ఇక్కడి మూలమూర్తులు కోదండరాముడు, సీతాదేవి, లక్ష్మణస్వామి. ఇక శిలపై వెలసి ఉంటారు ఈ ఆలయం చోళుల కాలం నాటిది మరియు చారిత్రక, శిల్పకళా ప్రాముఖ్యత కలిగి ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ విదియ దాకా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. చతుర్దశి నాడు కళ్యాణం, పౌర్ణమి నాడు రథోత్సవంనిర్వహించబడతాయి. ప్రతి శనివారం ఆలయాన్ని శుభ్రపరిచే కార్యక్రమంగా స్థపన తిరుమంజనం నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన గర్భగుడి, మండపాలు, ప్రాంగణం మొదలైనవి శుద్ధి చేయబడతాయి. టీటీడీ అధికారులు, అర్చకులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ విధంగా, స్థపన తిరుమంజనం ద్వారా ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తులకు శుభ్రమైన వాతావరణంలో దర్శనం కల్పించబడుతుంది.

## విజ్ఞాన విహార యాత్ర

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విజ్ఞాన విహార యాత్రబద్వేల్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతుందనివిద్యాసంస్థలు,ప్రజలు,విద్యార్థులు,భక్తులు సద్వినియో గం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.ఆయ న పోరుమామిళ్ళలోని ఆర్టీసీ బస్టాం డ్ ను పరిశీలించారు.ఈసందర్భం గా ఆయన మీడియా తో మాట్లా డుతూబద్వేల్ డిపో నుండి ఈనెల 18 వ తేది ఆదివారము ఉదయం 06.59 నిమిష ములకు శ్రీహరికోట శ్రీశాట్-1బి రాకెట్ ద్వారాపీఎస్-ఎల్ వి -సి61 ఉపగ్రహాన్నినండీ రాకెట్ ప్రయోగించ నున్నారు.దీన్నిసందర్భిం చుటకు 17 రాత్రి10 గంటలకి ఎక్స్ ప్రెస్ నునడుపుతున్నామని ఒక్కొక్క రికి టికెట్ ధర బద్వేల్ నుండి.800 రూపాయలు ఉందన్నారు.ఉదయం 6.59 గంట లకు రాకెట్ లాంచింగ్ చూసిన తరువాత పరిసరప్రాంతాలైన.సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి),పులిఖాట్ సర స్సు.నేలపట్టుపక్షుల నివాసక్షేత్రం,పెంచలకోనకూడాచూపుతామన్నారు.ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకువిద్యా సంస్థలనుండిరిజిస్ట్రేషన్ విద్యార్థు ల ఆన్లైన్ రిజి స్ట్రేషన్ కొరకుమీవి ద్యాసంస్థ నుండి వచ్చేవారివిద్యార్థిని, విద్యార్థి,టీచర్లు/ లెక్చరర్లు/ హెడ్మాస్టర్లు, విద్యాసం స్థల కరస్పాండెంట్లు ఆధార్ కార్డులుజీరాక్స్ మాకుఇవ్వా లని కోరారు. అదే విధంగాపెంచలకోన స్వయంభు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములను పురస్కరించుకుని10వతేదిశనివారంనుండి 12 వతేది సోమవారం వరకు గంట గంటకు బద్వేలు నుండిప్రత్యేక బస్సు లు పెంచలకోనకు నడుపబడుతా యన్నారు అదే విధంగాఈనెల17తేదీశుక్రవారం రాత్రి 8 గంటలకు బయలు దేరి వివిధప్రదేశాలుచూసు కొనిమైసూరు ప్యాలెస్ విహార యాత్ర బస్సును నడుపుతున్నామని 19వ తేది ఆది వారంఉదయం బద్వేలకు చేరుతుందన్నారు .ఇందులోబృందావన్ గార్డె న్స్ (మ్యూజికల్ లైట్ షో),చామరా జేంద్ర జూలాజికల్ పార్క్,శాండ్ మ్యూజియం,మహారాజా ప్యాలెస్, సెలెబ్రిటీవక్స్, మ్యూజియంలు చూపడుతుం దన్నారు. ఇందులోఒక్కొక్క రికి 1800 రూపాయల టికెట్ చెల్లించాలని కోరారు.ప్రతిఒక్కరుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు మరిన్ని వివరాలకు 9959225779 సంప్ర దించాలని కోరారు.

## అగ్ని వీర్ సైనిక నియామకాల్లో నిబంధనలు సడలించాలి

**మే 12న వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దు**

**డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి**

ప్రజా భూమి: కడప సిటీ,





జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల స మావేశంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యం లో శనివారం సింధూర్ యుద్ధంలో అమ రుడు అయినా మురళి నాయ క్ ఫోటోకు ఆమె,కాంగ్రెస్ నా యకులు పూల మాల వేసి ని వాళులర్పించి నారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం దేశం లో యుద్ధ వాతావరణం కలగ దానికి పహల్గాం ప్రాంతంలో మరణించిన పర్యాటకులను గుర్తు చేస్తూ,ఆరోజు అమాయ కులైన వారి ప్రాణాలు కోల్పోవ దానికి, ఈరోజు యుద్ధం వలన వీర జవాన్లు ప్రాణం కోల్పోవ దానికి కారణం ఆ ప్రాంతంలో సరైన భద్రత ఏర్పాట్లు లేకపోవ డమే కారణం అన్నారు.అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ పెన్షన్ త దితర లబ్ధిలు లేకుండా చేపట్ట డం వలన యువత ఆర్మీలో చేరేందుకు ఉత్సాహం స్వపక పోవడం వల్ల సైనికుల కొరత ఉందని అన్నారు.దాదాపు 1, 85,000మంది సైనికుల కొరత న్నట్లు సమాచారం అన్నారు.దేశంలో ప్రస్తుతం నెలకొన్న ప రిస్థితుల వలన సామాన్య ప్రజ లు జీవించలేని పరిస్థితి ఉంది.

అగ్ని నియామకంలో నిబంధన సవరించి గతంలో మాదిరిగా నియామకాలు జరిపినట్లైతే యువకుల ముందుకు వస్తార ని, తద్వారా యువతకు దేశ సేవ చేసే ఆసక్తి,అవకాశం కలి గి దేశభద్రతకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని విజయ జ్యోతి అన్నారు.దేశంలో నెలకొ న్న యుద్ధ వాతావరణమాన్ని దృష్టిలో ఉంచుకొని సంవిధాన్ బచావో అభియాన్ కార్యక్రమా లు రద్దు పరచుకున్నాము అ న్నారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మే నే లలో జరగవలసిన 40 రోజుల కార్యక్రమం దేశవ్యాప్తంగా, ని యోజకవర్గాల వారీగా, మండ ల, గ్రామస్థాయిలో జరగవలసి న కార్యక్రమాలు రద్దు అయిన ట్లు ఆమె తెలిపారు. మే 12వ తేదీ కడప జిల్లాలో జరగవలసి యున్న వైఎస్ షర్మిల రెడ్డి పర్య టనను ప్రస్తుత పరిస్థితుల రి త్యా రద్దు చేసుకున్నట్లు విజ య జ్యోతి తెలిపారు. ఈ స మావేశంలో కమలాపురం సమ న్వయకర్త అశోక్ రెడ్డి,పీసీసీ ప్ర ధాన కార్యదర్శి పఠాన్ మహ మ్మద్ అలీ ఖాన్,రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీ న్,డిసిసి ప్రధాన కార్యదర్శి స య్యద్ గౌస్ పీర్,యూత్ కాంగ్రె స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, గంగయ్య,హరి ప్రసా ద్,పాలగిరి శివ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సైనికుల యోగక్షేమాల కోసం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :





భారతదేశ పౌరుల కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు అహర్నిశలు శత్రు దేశ ఉగ్ర స్థావరాలపై భీకర యుద్ధం చేస్తున్న సైనికులు విజయంతో వీరగర్వంతో నిలవాలని పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షులు నారిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో కొబ్బరికాయ సమర్పించి అర్చనలు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ.బి.సి. మోర్చా నారోజు రమణాచారి. అసెంబ్లీ కో కన్వీనర్ పల్లెం శెట్టి పండరి. మండల ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య. మండల మాజీ ప్రధాన కార్యదర్శి వంకదారి జయ రాం. జనసే న నాయ కులు నగిరి రమణ. తమ్మిశెట్టి రమణ. జనసేన వీరమహిళ శీలంశెట్టి విజయలక్ష్మి, బొల్లు వెంకటసుబ్బయ్య. పాత కడప సిద్దయ్య. తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు కస్తూరిబా స్కూల్ నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన తెలుగుదేశం బద్వేల్ ఇన్చార్జ రితీష్ రెడ్డి

ప్రజా భూమి పోరుమామిళ్ల :





కలసపాడు మండలంలోని పెండ్లి మర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు నూతన భవనాలను మంజూరు చేయడంతో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యువనేత సతీష్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జా రోషన్న శనివారం కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెంది పట్టణాలకు ప్రతి అవసరానికి వెళ్లకుండా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగా మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నూతన భవనాలు నిర్మించి విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలో కళాశాల ల అభివృద్ధి చేసినందుకు నూతన భవనాలను నిర్మించ తలపెట్టారనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాధనకారి రంతు తదితరులు పాల్గొన్నారు.

## సైనికులు, దేశ నాయకత్వం కోసం ప్రత్యేక పూజలు

### - జనసేన పార్టీ నాయకుడు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సైన్యానికి, దేశ నాయకత్వానికి బలం తోడవ్వాలని కోరుతూ కర్నూలు జిల్లా లోని శివాలయంలో జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకుడు, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్, పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్దానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని. శత్రు మూకల పై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి దైవ బలం ఆశీస్సు లు ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించామన్నాడు. శత్రు సేనలను కట్టడి చేసి దేశాన్ని కాపాడే గొప్ప శక్తి సామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయన్నారు. వారి కోసం దేశ మంతా ప్రార్థించే సమయమిది అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ, సిద్దు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళి నాయక్,కు వందనం..!!

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్.మహబూబ్ బాషా

ప్రజాభూమి, పెండ్లిమర్రి



దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం,గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ వీర సైనికుడు అమరుడై ప్రాణాలను అర్పించారని పెండ్లిమర్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, షేక్. మహబూబ్ బాషా, ఆవేదన వ్యక్తం చేశారు. దేశం రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ వీర మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. భారత ఆర్మీ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటున్నాను అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రజాభూమి



## హనుమజ్జయంతి గోడ పత్రికను అవిష్కరించిన ఎమ్మెల్యే కందుల



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఈనెల 22 వ తేదీన జరుగు హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గోడ పత్రికను ఆవిష్కరించిన. స్థానిక శాసన భ్యులు కందుల నారాయణరెడ్డి అనంతరం జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారుఈకార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వీరారావు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన జరుగు హనుమాన్ శోభయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రతి సంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా పెద్ద ఎత్తుననిర్వహించాల ని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణారావు ప్రవీణ్ రంగస్వామి గౌడ్ గుంటక చెన్నారెడ్డి వనజాక్షి నారాయణ లావణ్య వాసవి విజన్ క్లబ్ గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ మేడ ప్రసాద్ పిన్నికి శివ .పలువురు హిందూ సంఘ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ తిరుపతి అధ్యక్షులుగా డాక్టర్ నిరంజన్ బాబు



ప్రజాభూమి, రామచంద్రపురం

భారత్ వికాస్ పరిషత్ దక్షిణ క్షేత్ర కార్యదర్శి అయిన ధూళిపాళ పురుషోత్తం శాస్త్రి తిరుపతికి విచ్చేసి రామచంద్రపురం మండలం వెంకట్రావపురం సమీపంలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు భారత్ వికాస్ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ నందు తిరుపతి ప్రాంత అధ్యక్షునిగా డాక్టర్ ఎం నిరంజన్ బాబుని, కార్యదర్శిగా అవిలాల శ్రీధర్ పిళ్ళై, కోశాధికారిగా సుంకు వేణుగోపాల్ ని నియమించి వారికి బాధ్యతలు అప్పగించారు. అలాగే తిరుపతి సెవెన్ హిల్స్ శాఖను ప్రారంభించి అధ్యక్షులుగా డాక్టర్ వి ప్రభాకరన్ ని, కార్యదర్శిగా డాక్టర్ పేట సుబ్రహ్మణ్యం ని, కోశాధికారిగా పృథ్వీరాజ్ వీరికి కూడా బాధ్యతలుఅప్పగించారు. అనంతరం అందరి దగ్గర భారత దేశ వికాసానికి నిస్వార్ధంగా పాటుపడతామని భారత్ వికాస్ పరిషత్ నియమాలవాలని మరియు సంపర్క్, సహాయోగ్, సంస్కార్, సేవ, సమర్పన్ ఈ ఐదు సిద్ధాంతాలను పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్‌ను ఆవిష్కరించినమూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రకాశం, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల ప్రాంతీయ మహాసభ మే నెల 25వ తేదిన గుంటూరు జరుగుతున్నందున దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక యంపీజే ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదం, అన్యాయం, లంచగొండితనం, అంటరానితనాన్ని నిర్మూలించినప్పుడే దేశం పురోభివృద్ధి వైపుకు వెళ్తుందని, అలాగే భారత్ లో పాకిస్థాన్ పాల్పడుతున్న తీవ్రవాదానికి వ్యతిరేకంగా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొన్ని శక్తులు సోషల్ మీడియా వేదికగా ఒక మతానికి వ్యతిరేకంగా విషం కక్కుతున్న తీరు మార్చుకొని. మతోన్మాదం తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఐకమత్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపీజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, ప్రకాశం జిల్లా అద్యక్షులు షేక్ ఖాసిం, పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, షేక్ అబ్బాస్, నాయకులు షేక్ అమీర్, రహ్మతీయ మస్జిద్ కార్యదర్శి షేక్ భాషా కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

### - కొత్త బోర్లు ఏర్పాటు చేసి సమస్యని అధిగమిస్తాం- సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తలెత్తిన తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు అన్నారు. శనివారం సర్పంచ్ చాంబర్ లో ఆయన వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తమ పరిధిలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం వేసవి రిత్యా నెలకొన్న తాగునీటి సమస్యను డిస్ట్రిక్ మినరల్ ఫండ్(డిఎంఎఫ్) ద్వారా కొత్త బోర్లను ఏర్పాటు చేసి ఆ సమస్యను అధిగమిస్తామన్నారు. ఎండలు తీవ్రంగా కావడం, తాగునీటి బోర్లు ఎండిపోయి సమస్య తలెత్తిందని, వీటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అలాగే ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూ.అసిస్టెంట్ హరికృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవ పట్ల ప్రజలు హర్షం

### - తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పంచాయతీ పరిధిలోని మదీనాపురంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతం వార్డు సభ్యుడు ఉమర్, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేశారు. మదీనాపురంలోని మసీదు వద్ద ఉన్న బోరు నుంచి నీరు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి తలెత్తినట్లు సంబంధిత సిబ్బంది గుర్తించి, వెంటనే అదనపు పైపులను దింపి, తాగునీరు వచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ చొరవ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్పందించిన సర్పంచ్ ని వార్డు సభ్యుడు ఉమర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వలపలవారిపల్లి లో ఘనంగా మహా గణపతి విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం మహొత్సవం..!

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజాభూమి, చంద్రగిరి:

నియోజకవర్గ పరిధిలోనిపాకాల మండలం, వలపలవారిపల్లి గ్రామంలో మహా గణపతి విగ్రహ ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా కుంభాభిషేకానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపాల్గొని, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా వలపలవారిపల్లి గ్రామానికి చేరుకున్న పులి వర్తి నానికి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. యువత బాణా సంచాపేలుస్తూ, డప్పుల మోతలతో హెూరెత్తించారు.



గ్రామస్థులు , అర్చకులుపులివర్తి నానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మహా గణపతి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తలు, గ్రామస్తులు



ఆయురారోగ్య ఐశ్వ ర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయ కులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించిన శ్రీ రమ్యానంద భారతీ స్వామిని

ప్రజాభూమి, తిరుపతి

తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. దేవాలయము కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ రమ్యానంద భారతీ స్వామినిలి వారు గంగమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి, వజ్రాలు పొదిగిన జాతి కెంపు బంగారు తిలకం, సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాతాజీ వారు మాట్లాడుతూ "నారీ ఏవ నారాయణీ భక్తుల పాలిట కొంగుబంగారమై, మరియు రాక్షస సంహారం చేసిన దేవతలు ఎంతోమంది ఉన్నారు. అందులో తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ స్వయానా కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి సోదరి అని



ప్రతీతి. తిరుపతి పరిసర ప్రాంతాలను పాలించే పాలేగాళ్ల దుశ్చర్యల నుండి ఆడపడుచులను కాపాడిన తల్లి మన తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి" అని, అమ్మవారికి శ్రీ శక్తి పీఠం నుండి ప్రతి సంవత్సరం సారే సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది అని తెలియజేశారు. ప్రధాన అర్చకులు నివసిస్తున్న భవనము



ఆధునీకరించడానికి మరియు దేవాలయము అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అని పూజ్య మాతాజీ వారు తెలియజేశారు.శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి కార్య నిర్వహణ అధికారి మరియు సిబ్బంది పూజ్య మాతాజీ వారికి స్వాగతం పలికారు

## మూల విరాట్ కు పూజలు పునః ప్రారంభం కావాలి- శ్రీగండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అతి పురాతనమైంది

### - డా.ఎన్ తులసిరెడ్డి, ధృవకుమార్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మూల విరాట్ కు ఉత్తరాయణ పుణ్యకాలంలోనే, జులై 15వ తేదీ లోపు పూజలు పునః ప్రారంభం కావాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, పులివెందుల నియోజక వర్గ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, అధికారులు, అర్చకులు, భక్తులతో కలిసి వారు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేషాచల పర్వత శ్రేణుల మధ్య పవిత్ర పాపాఘ్ని నది తీరాన వెలసిన గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం అతి పురాతనమైందని, గొప్ప క్షేత్ర చరిత్ర కలిగి ఉందన్నారు. రావణ సంహారం తర్వాత అయోధ్యకు తిరిగి వెళ్తూ వాయు దేవుని ఆహ్వానం మేరకు శ్రీరామ చంద్రుడు ఇక్కడ విడిది చేశారన్నారు.



కృతజ్ఞతా పూర్వకంగా తన బాణం కొనతో కొండరాతి ఫలకం మీద హనుమంతుని చిత్రాన్ని గీశారన్నారు. వాయు దేవుడు పాపాఘ్ని నది మీద రెండు కొండల మధ్య బంగారు తోరణం నిర్మించాడని, పుణ్యాత్ములకు చనిపోయే ముందు కనిపిస్తుందని, వారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందని నమ్ముతారన్నారు. క్రీస్తు శకం 1940లో అప్పటి కలెక్టర్ సర్ థామస్ మన్రో కి కనిపించిందని కడప కైఫియత్ లలో రాయబడిందన్నారు. మూల విరాట్టు తప్ప మిగతా నిర్మాణాలన్నిటినీ పునః నిర్మించాలని, ప్రభుత్వం రూ.28 కోట్లు మంజూరు చేసిందని, ఐదేళ్లైనా ప్రారంభం కాలేదన్నారు. మూల విరాట్టుకు కాకుండా బాలాలయంలోనే పూజలు జరుగుతున్నాయని, కొన్నాళ్లు నత్తనడకన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనులు పూర్తై కూడా అధికార కూటమి నాయకులకు తీరిక దొరక్క ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సమస్యలు ఏ మాత్రం పట్టవని ధ్వజమెత్తారు. ఈ దేవాలయం పునః నిర్మాణ పనులు మొదలు పెట్టాక ప్రారంభమైన కాణిపాకం, అయోధ్య దేవాలయాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. కానీ గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం మూల విరాట్ పూజలు పునః ప్రారంభం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇఒ వెంకట సుబ్బయ్య, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, నాయకులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేష్, సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బద్రీ, వేమయ్య, నాగరాజు, రమణ, వేమారాజా, చందు, సాయి, నాగార్జున, బాషా తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని రాజకీయంగా వాడుకోకండి

### ఎవ్వరు మేలు చేసిన కృతజ్ఞత తెలపడం మా ధర్మం

### పాస్టర్ల సంఘం ప్రతినిధులు

ప్రజాభూమి, పులివెందుల

మా గుండెల నిండా వైయస్ఆర్ కుటుంబం అంటే అభిమానం గౌరవం ఉన్నాయి, ఈ రోజు మేము పులివెందుల లో నిలబడ్డాం అంటే దానికి కారణం వైయస్ కుటీంబీకులే కానీ వారు ఏ రోజు కూడా మమ్మల్ని రాజకీయ పార్టీ కొమ్ము కాసే పరిస్థితి రానివ్వలేదు, కానీ ఈ రోజు సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలపడం కోసం మమల్ని స్వామిదాస్ అనే వ్యక్తి ఒక చర్చి లో కలవడం జరిగింది దాని తరువాత పార్టీ పెద్దలకు తెలిపితే బాగుంటుంది అని అక్కడ నుంచి పార్టీ ఆఫీస్ కు తీసుకెళ్లి అక్కడ మా ఫోటో



లు తీసి సోషియల్ మీడియా వేదిక గా ఒక పార్టీ కి ఆపాదించడం వలన చాలా దిగ్భ్రాంతి కలిగింది, దయచేసి మమల్ని రాజ కీయంగా ఉపయోగించకుండా మీ నాయకుల మెప్పు పొందడం కోసం ఈ లాంటి కార్యక్రమాలు చేయడం మానుకోవాలని తెలిపారు, కార్యక్రమం లో పాస్టర్ ల సంఘం సభ్యులు కృపారాజు, దావీదు , డేవిడ్ రాజు పాల్గొన్నారు

## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించిన టిటిడి ఛైర్మన్, టిటిడి ఈవో ..!

ప్రజాభూమి ,చంద్రగిరి:(తిరుపతి)

తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు శనివారం టిటిడి తరఫున టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె శ్యామల రావు లు సారె సమర్పించారు. మే 06 తేదీన చాటింపుతో మొదలైన గంగమ్మ జాతర మే 13వ తేదీ వరకు జరుగనున్న విషయం విదితమే. ముందుగా సారెకు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని శ్రీ పుండరీకవల్లి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మేళతాళాలు, మంగళవా యిద్యాలు, కళాబృందాల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా సారెను తీసుకెళ్లారు. అంతకుముందు శేషవస్త్రాలు, పసుపు కుంకుమ తదితర మంగళద్రవ్యాలతో కూడిన సారెను తిరుపతి ఎమ్మెల్యే ఎ. శ్రీనివాసులు కు టిటిడి ఛైర్మన్ , టిటిడి ఈవో అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ గంగమ్మ తల్లి సాక్షాత్తు శ్రీవేంకటేశ్వర



స్వామి వారికి సోదరి అని ప్రతీతి అని, భక్తుల కోరికలు తీర్చే దైవంగా అమ్మవారు పూజలందుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ, ప్రతి ఏటా చైత్ర మాసంలో జాతర సందర్భంగా నాలుగో రోజున అమ్మవారికి టిటిడి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రూ. 60 లక్షలతో గంగమ్మ జాతరకు ఏర్పాట్లు చేశామని, రూ.3.50 కోట్లతో పలు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నా యని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాలతో పాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకుంటున్నారని తెలిపారు. అనంతరం శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ పార్థ సారధిస్వామి, శ్రీగోదాదేవి, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారిని టిటిడి ఈవో దర్శించుకున్నారు. ముందుగా శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు, టిటిడి ఈవో జె శ్యామల రావు దంపతులు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు వారికి తీర్థప్రసా దాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి, శాంతా రామ్, డిప్యూటీ ఈవోలు వి.ఆర్.శాంతి, లోకనాథం, విజివో సదాలక్ష్మి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ లు చిరంజీవి, శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, ఏవీఎస్వో సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ..!

ప్రజాభూమి, చంద్రగిరి:

నియోజకవర్గ కేంద్ర పరిధిలోని పాకాల పట్టణములోతుడా మాజీ చైర్మన్ వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఇందులో భాగంగాపాకాల రైల్వే గేటు నుంచి, రైల్వేస్టేషన్ వరకు కార్యకర్తలతో ర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూఏప్రిల్ 22 పహాల్గాంలో 26 మంది పర్యాటకులకు ఉగ్రవాద ముష్కరులుహాతమార్చడందారుణం అని, ఆఫరేషన్ సిందూర్ లో మన సైనికులు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి వంద మందిఉగ్రవాదులను మట్టుబెట్టడం హార్షనీయం అనిఅన్నారు. జమ్మూ కాశ్మీర్లో మసీదులు, చర్చిలు, దేవాలయాలపై దాడి హేయమైన




చర్య అనితెలిపారు..ప్రతి భారత జవాన్ కు మద్దతుగా భారత పౌరుడు నిలబడాలి కోరారు. ఉగ్రవాదం ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ కు భారత్ సరైనా గుణపాఠం చెప్పారని, వీరమరణం పొందిన మురళి నాయక్ కు ఘన నివాళులు.... ఆయన కుటుంబానికి ప్రగఢ సానుభూతి తెలియజేస్తున్నాం అన్నారు.ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సంతోషకరం ... ఇకనైనా పాకిస్తాన్ ఉగ్రవాదం విడనాడాలిఅని తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677